# న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

# NYAYAMITHRA NEWS


సంపుటి : 2 | సంచిక : 124 హైదరాబాద్ | ఎడిటర్ : కందాడి మహేందర్ రెడ్డి | ఆదివారం, డిసెంబర్ 22, 2024 | వెల : 5/- | పేజీలు : 8

VOLUME: 2 | ISSUE NO: 124 HYDERABAD | EDITOR : KANDADI MAHENDER REDDY | Sunday,December,22,2024 | Rs.5/- | PAGES : 8


### నా వ్యక్తిత్వాన్ని

## దెబ్బతీసే ప్రయత్నం

- తనపై ఆరోపణలన్నీ సత్యదూరం - థియేటర్ నాకు గుడి లాంటిది
- అక్కడ ప్రమాదం జరగడం బాధగా ఉంది - ఆరోజు జరిగిన ఘటన తెల్లారి తెలిసింది
- బాధిత కుటుంబానికి అండగా ఉన్నాం - మీడియా సమావేశంలో అల్లు అర్జున్ వివరణ



**హైదరాబాద్,డిసెంబర్21:** థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. అయితే ఈఘటనతో కుంగి పోయి, బాధిత కుటుంబానికి అండగా నిలిచి నా.. తన వ్యక్తిత్వంపై దాడి జరిగిందని, అసత్య ప్రచారాలు సాగుతున్నాయని బాధను వ్యక్తం చేశారు. సిఎం అసెంబ్లీలో ప్రకటన చేసిన అన ంతరం అల్లు అర్జున్ వివరణ ఇచ్చుకునే ప్రయ త్నం చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. అయితే తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధా రమైనవని తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రావొద్దని పోలీ సులు చెప్పినా వినకుండా వచ్చారని అన్నారు. బాధిత కుటుంబాన్ని కనీసం ఏ ఒక్క సినీ ప్రముఖుడూ పరామర్శించలేదని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లు అర్జున్ విలేక రుల సమావేశం ఏర్పాటు చేశారు.

మిగతా 2లో...

### కువైట్ ఓ మినీ

## ఇండియా

### ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోడీ



**కువైట్,డిసెంబర్21:** పశ్చిమాసియా దేశమైన కువైట్ లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. ప్రతి ఏటా వం దలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీ యతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతి కత, సంప్రదాయాలను మేళ వించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రం గులతో నింపారని ప్రశంసించారు. ఈ దేశ వైద్యరంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బల మన్నారు. 'కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యా యుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్స్‌లను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది.

మిగతా 2లో...

### పరస్పర విశ్వాసంపైనే భార్యాభర్తల బంధం



**సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,డిసెంబర్21:** వివాహ బంధంపై సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల బంధం అనేది పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జంట దాదాపు 20 ఏళ్లుగా దూరంగా ఉంటోంది. గతంలో వీరిద్దరికి విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

మిగతా 2లో...



## ఇకముందు బెనిఫిట్ షోలు రద్దు

- టిక్కెట్ల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరణ
- రూవంతి కుటుంబాన్ని ఆదుకోని అల్లు అర్జున్
- ఆ కుటుంబానికి 25 ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం

**హైదరాబాద్,డిసెంబర్21** సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. అలాంటివాటికి అనుమతులు ఇవ్వబోమని అన్నారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని పేర్కొన్నారు. తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు.

మిగతా 2లో...



### రైతుబంధుపై

## వాడీవేడీ చర్చ

- కెటిఆర్ తీరుపై విరుచుకుపడ్డ అధికార ఎమ్మెల్యేలు
- పాలమూరును ఎండబెట్టిన ఘనులని జూపల్లి విమర్శలు
- అభివృద్ధి నిరూపిస్తే రాజానామాకు సిద్ధమని సవాల్

**హైదరాబాద్,డిసెంబర్21:** పాలమూరు ప్రాజెక్టులపై గత బిఆర్ఎస్ అబద్దాలుచెబుతోందని, ఒక్కరాకు నీరందించినట్లు నిరూపించినా రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. అబద్దాలు చెప్పడంలో బిఆర్ఎస్ నేతలు ఆరితేరారరని మండిపడ్డారు. నిజాలు చెప్పడానికి ధైర్యం కావాలన్నారు. పాలమూరును ఎండబెట్టి ఇవ్వాళ్ల నీతులు చెబుతున్నారని అన్నారు. దమ్ముంటే నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని అన్నారు. రైతులను మోసం చేసి వారి గురించి మాట్లాడుతున్నారని అదికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా కెటిఆర్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పిన కెసిఆర్ ఇప్పుడు వారి గురించి కెటిఆర్ కన్నీరు ఒలకబోస్తున్నారుని పెద్దపల్లి ఎమ్మెల్యే మండిపడ్డారు.కౌలురైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మరో ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ కాళేశ్వరం పేరుతో కరీంనగర్‌కు చుక్కనీరు రాలేదన్నారు. కాళేశ్వరం పేరుతో అడ్డంగా దోచుకున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు గతంలో కట్టిన ప్రాజెక్టులే శరణ్యమయ్యాయని అన్నారు. అంతకుముందు రైతుభరోసాపై కెటిఆర్ మాట్లాడగా పలువురు సభ్యులు తీవ్ర విమర్శలు గుప్పించారు. కెసిఆర్ పాలనపై మండిపడ్డారు.

మిగతా 2లో...

### పుష్పా-2 ఘటన ఎంతో

## కలిచివేసింది...

- కనీసం మానవత్వం చూపని సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు
- సమాజం ఎటువైపు పోతుంది..
- హీరోలంటే.. తెరపైన కాదు.. నిజజీవితంలో చూపాలి
- హీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..?
- ఉంటే చెప్పండి.. అలా నడుచుకుంటాం :
- తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే కనీసం ఒక్కరూ చూడలేదు
- అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్21:** సంఘటనలు చూస్తే మనసు చలించిపోతుందని, అసలు సమాజం ఎటువైపు పోతుందని బాధేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీలో సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా పుష్పా-2 సినిమా బెన్‌ఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రస్తావన సందర్భంగా సీఎం మాట్లాడారు. పుష్పా-2కు సంబంధించి టిక్కెట ధరలు విషయంలో, బెన్‌ఫిట్ షోకు సంబంధించి ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. కానీ బెన్‌ఫిట్ షోకు వస్తే జనం కిక్కిరిసి ఉంటారని, కనీసం జ్ఞానం లేకుండా లేకుండా, పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా థియేటర్‌కు రావడంతో ఒక మహిళ చనిపోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మార స్థితిలో ఉన్నాడని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కనీసం చలనం కూడా లేకుండా అక్కడ ఉండి సినిమా చూస్తా అనడం దేనికి సంకేతమని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

### రైతుభరోసాపై తుది

## నిర్ణయం తీసుకోలేదు

### స్వల్పకాలిక చర్చలో మంత్రి తుమ్మల వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్21:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. 'మేం ఇచ్చిన నోట్‌లో రైతు భరోసాపై ఏమీ చెప్పలేదు. గత ప్రభుత్వంలో జరిగిన విధివిధానాలే సభ ముందు ఉంచాం. భారాస ఏది చెబితే.. అది అమలు చేయాలనే ఆలోచన వారికి ఉంది. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదు. సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తాం. పత్తి, చెరకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే.. చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రైతుబంధులో కోతలు విధిస్తామని మేం చెప్పలేదు. ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధివిధానాలు నిర్ణయిస్తాం' అని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు 7వరోజు ప్రారంభమయ్యాయి. ఉదయం శాసనసభ ప్రారంభం కాగా స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు.

మిగతా 2లో...

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా
- సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు చేస్తాం
- అసెంబ్లీలో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్21:** రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పిస్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందన్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. భూమినే నమ్ముకుని.. భూమినే అమ్మగా భావించి జీవనాధారం సాగిస్తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు.

మిగతా 2లో...

## కొత్త సంవత్సరం వేళ డ్రగ్స్ కలకలం

- వరుసదాడుల్లో భారీగా మాదకద్రవ్యాల పట్టివేత
- న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల డేగకన్ను




**హైదరాబాద్,డిసెంబర్21:** మరికొద్దిరోజుల్లో న్యూఇయర్ రాబోతోండగా హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం రేపాయి. ఇటీవలి కాలంలో వరుసగా డ్రగ్స్ పట్టివేతలు కలకలం రేపుతున్నాయి. అయితే న్యూఇయరే టాగ్గెట్‌గా కొందరు డ్రగ్ ఫెడ్లర్‌లు.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగానికి ప్రయత్నిస్తుంటారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి పలు విధాలుగా డ్రగ్స్‌ను నగరానికి తీసుకువచ్చేందుకు యత్నించారు. అయితే వారి చర్యలను పోలీసులు ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూ వచ్చారు. డ్రగ్స్ సరఫరాపై గత కొద్దిరోజులుగా నిఘా పెట్టిన పోలీసులు.. పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. డ్రగ్స్‌తో పాటు గంజాయి, హెరాయిన్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఇదిలా ఉండగా.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ అంశంపై నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య మాట్లాడుతూ.. న్యూ ఇయర్ వేడుకలు సందర్భంగా డ్రగ్స్‌పై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. కొత్త సంవత్సరాన్ని ఎంతో ఘనంగా ఆహ్వానించేందుకు ఎన్నో ఈవెంట్లు చేస్తుంటారు. న్యూఇయర్ వేడుకలను ఎంతో గ్రాండ్‌గా నిర్వహిస్తుంటారు. పెద్ద పెద్ద ఈవెంట్లను ఏర్పాటు చేస్తుంటారు.లోకల్ పోలీసులతో కోఆర్డినేట్ చేసుకుంటూ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గత 15 రోజుల్లో నాలుగున్నర కోట్ల డ్రగ్స్‌ను పట్టుకున్నామని.. 266 డాగ్స్‌తో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేశామని చెప్పారు. 100 మీటర్ల దూరంలో ఓ ఇంటిపై పెంచుతున్న గంజాయి మొక్కలను కూడా డాగ్స్ గుర్తించాయన్నారు.

మిగతా 2లో...



### రైతు బంధు ఇస్తే...

## అసలు చర్చ ఎందుకు..?

**వివిధ కొర్రీలతో రైతులకు ఎగమానం పెట్టేందుకు కాంగ్రెస్ కుట్ర : కేటీఆర్**

**హైదరాబాద్,డిసెంబర్ 21:** రైతులకు ఇచ్చే రైతు బంధ పథకంలో వివిధ కారణాలతో ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకం లబ్ధిదారులకు ఉన్నది ఉన్నట్టు ఇచ్చే ఉద్దేశం ఉంటే రైతుబంధుపై చర్చ ఎందుకు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిలదీశారు.

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## రైతుభరోసాపై తుది నిర్ణయం తీసుకోలేదు

రైతు భరోసా పక్రియపై సభ్యులు సలహాలు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలను సంక్రాంతి పండుగ నాటికి ఖరారు చేసి అనంతరం రైతు భరోసా చెల్లింపులు జరుపుతామని మంత్రి ప్రకటించారు. ఈ చర్చలో భాగంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017-18లో రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి సీజన్‌కు ఎకరాకు రూ.4వేలు రైతుల ఖాతాల్లో జమ చేసిందని, 2018-19లో ఈ మొత్తాన్ని రూ.5 వేలకు పెంచామన్నారు. ఈ పథకంలో పేర్కొన్నట్లు భూమిని సాగుచేసే రైతులకు మాత్రమే ఇవ్వాలని, అయితే ఈ పథకం అమలులో చాలా తేడా ఉందన్నారు. దీనిని సక్రమంగా అమలు చేసేందుకు వివిధ నిధులను నిర్ణయించేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. పలువురు నిపుణులు, రైతుల సలహాలు, సూచనలు తీసుకుని ఈ కమిటీ విధివిధానాలను సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం జనవరిలో అమలు చేయాలని భావించిన ఈ పథకానికి సంబంధించి సభలోని సభ్యుల అభిప్రాయాలను కూడా సేకరించి.. వీటన్నింటిని క్రోడీకరించి తుది విధివిధానాలు ఖరారు చేసి ప్రభుత్వం సిద్ధమైంది.

## రైతు బంధు ఇస్తే... అసలు చర్చ ఎందుకు..?

రైతుభరోసాపై ప్రభుత్వం చేపట్టిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. మేం ఒక దఫా మాత్రమే చెల్లించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతుబంధు రూ. 21,283 కోట్ల దుర్వినియోగం జరిగిందని మంత్రి తుమ్మల చెప్పారని, 2019-20లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలని మంత్రే చెప్పారని గుర్తు చేశారు. 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలు అని మీరు ఇచ్చిన నివేదికలో ఉందని, రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం 2 కోట్ల ఎకరాలకు పెరిగిందన్నారు.నాలుగున్నర లక్షల గిరిజన బిడ్డలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల కింద ఉన్న భూముల్లో ఒక పంట మాత్రమే సాగు చేసే అవకాశం ఉంటుందన్నారు. మేజర్ కాల్వలు ఉండకపోవడం వల్ల చాలా కష్టంతో సాగు చేస్తారన్నారు. ఈ గిరిజన బిడ్డలకు రెండో విడత రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక పత్తి 45 లక్షల ఎకరాల్లో పండుతుందని, ఈ పంట కాలం 8 నెలలు, మరి పత్తి రైతుకు ఒకటే పంటకు ఇస్తారా..? రెండు పంటలకు ఇస్తారా..? అలాగే కంది పంట కాలం కూడా 8 నెలలు.. కాబట్టి కంది పంటకు ఒకటే సారి ఇస్తారా..? రెండు సార్లు ఇస్తారా..? లేదా అనేది చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతుబంధుకు కోతలు పెట్టే ఆలోచన లేకపోతే పీఎం కిసాన్ గురించి మంత్రి తుమ్మల ఎందుకు ప్రస్తావించారని నిలదీశారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు మీకు మార్గదర్శకం అయితే.. 25 శాతం మంది రైతులకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు పాటించమని మంత్రి తుమ్మల చెబుతున్నారని, మరి ఉన్నది ఉన్నట్టు ఇచ్చేందుకు రైతుబంధుపై చర్చ ఎందుకు..? రైతుబంధుకు కోతలు పెట్టం అనుకుంటే ఎందుకీ చర్చ. కంది, పత్తి 8 నెలల పంట. పామాయిల్ పంటను విపరీతంగా ప్రోత్సహించామన్నారు. పామాయిల్ పంటకు, మామిడి తోటలకు రైతుభరోసా ఇస్తారా..? ఇవ్వరా..? రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో మూడు పంటలు సాగు చేసే వారు ఉన్నారన్నారు. మరి మూడు పంటలకు రైతుభరోసా ఇస్తారా..? ఇదే శాసనసభలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడో పంటకు ఎందుకు ఇవ్వరు అని మా ప్రభుత్వాన్ని నిలదీశారు. కాబట్టి మూడో పంటకు రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? అనే దానిపై స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర

### పదేళ్ల పాలనలో వెయ్యేళ్ల సంపాదన
### అప్పులతో రాష్ట్రాన్ని దవాళా తీయించిన కెసిఆర్
### అబద్దాలతో ప్రజలను మోసం చేసిన కుటుంబం
### కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం కట్టారు
### రైతుభరోసాపై చర్చలో బిఆర్ఎస్‌ను కడిగేసిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్21:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా కొనసాగుతున్నాయి. రైతుబంధుపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ సహా, మంత్రులు, ఎమ్మెల్యేలు విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనతో బిఆర్ఎస్ తెలంగాణను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తెలంగాణలో ఆర్థిక విధ్వంసం సృష్టించి,అభివృద్ధిని అడ్డుకున్న బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఎందరో బలిదానాలతో ఇచ్చిన తెలంగాణను అప్పులకుప్పగా మార్చారని అన్నారు. ఇప్పటికీ అభివృద్ధిని అడ్డుకుంటూ కాళ్లలో కట్టెలు పెడుతున్నారని, వీరిని ఎలా ఆదర్శంగా తీసుకుని పాలించగలమని ప్రశ్నించారు. అప్పుల కారణంగా వడ్డీలకే సంపాదన సరిపోతోందని లెక్కలతో సహా వివరించారు. గత ఆర్థిక మంత్రి తప్పుడు లెక్కలతో ఆర్‌బిఐని కూడా మోసం చేశారని అన్నారు. అలాగే రైతుబంధు పేరుతో రాళ్లూ రప్పలు, ప్లాట్లు, రోడ్లకు నిధులు ఇచ్చారని అంటూ..ఇప్పుడూ అలాగే చేయాలనడం దుర్మార్గమని అన్నారు. రైతులను ఆదుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడానికి కారణం.. బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. తెలంగాణ అప్పు 7 లక్షల 22 వేల కోట్లు.. వాళ్ళు తెచ్చిన అప్పుకు 11.5 వేలకోట్లు వడ్డీ అని అన్నారు. వడ్డీ తగ్గించండి అని అడుక్కుంటాం.. వేరే దేశాల్లో ఐతే ఉరి తీసేవాళ్ళని ఆరోపించారు. ఢిల్లీకి నేను వెళ్తుంది.. ఆర్థిక శాఖ న్యాయ నిపుణుల కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు.. హాస్టల్‌లకు మీరేం చేశారని బీఆర్ఎస్ ను సీఎం ప్రశ్నించారు. హాస్టల్ కట్టలేదు.. అమ్మాయిలకు టాయ్‌లెట్ కట్టలేదన్నారు. నాలుగు గంటల నుండి క్యూ కట్టాల్సిన పరిస్థితి.. పదేళ్ల పాలనలో బాత్‌రూం కూడా కట్టనందుకు క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే ఆయన సభకు రావడం లేదు.. వస్తే కడిగేద్దాం అని ఏడాది నుండి చూస్తున్నానని పరోక్షంగా కెసిఆర్ గురించి అన్నారు. మీరెంత.. మీ స్థాయి ఎంత.. నా నిబద్ధతను మీరా ప్రశ్నించేదని తీవ్ర స్థాయిలో సీఎం మండిపడ్డారు. పేపర్ దిద్దలేని మీరు.. టీఎస్పీఎస్సీ పరీక్ష పెట్టలేని మీరు.. నన్నా అడిగేదని దుయ్యబట్టారు. కేసీఆర్ దొంగ లెక్కలు చూపించలేదు.. ఆర్థికమంత్రిగా ఈటల రాజేందర్ కూడా దొంగ లెక్కలు చూపలేదు.. కానీ కేసీఆర్ తరవాత వచ్చిన హరీష్ దొంగ లెక్కలు రాశాడని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పెద్దమనిషి పని ఎట్లా ఉందంటే.. ప్రశ్నపత్రం నువ్వే రెడీ చేసి.. నువ్వే సమాధానం చెప్పి.. నువ్వే ఎక్కువ మార్కులు వేసుకుని ఇదే నా ఘనత అంటున్నాడని విమర్శించారు. అప్పులు ఎక్కడ ఉన్నాయో.. తప్పులు ఎక్కడ ఉన్నాయో చూడనివ్వండని అన్నారు. తమ చేతులు విరగొట్టాలని చూస్తున్నారని, పాలన చేయకుండా, అభివృద్ధి సాగకుండా చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ పై సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక లగచర్ల కేసుపై పరోక్షంగా మాట్లాడుతూ...పరిశ్రమలు రాకుండా అడ్డుపడుతూ అభివృద్ధికి మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. కొడంగల్ ప్రజలకు తాను ఎంత చేసినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రజలు ఇచ్చిన దీవనతో సీఎం అయ్యానని తెలిపారు. కోట్ల రూపాయలతో లావాదేవీ పెట్టుకుని ఫార్మా పెట్టొచ్చు.. ఏమీ లేని తన ప్రాంతానికి మెడికల్ కాలేజీ పెడితే తప్పా అని అన్నారు. కాలేజీలు తీసుకున్నా తప్పే అంటారు.. కొడంగల్ 3 లక్షల ఎకరాల్లో 1300 ఎకరాలు తీసుకుని పరిశ్రమలు పెడదాం అనుకున్నా, తప్పేనని అంటున్నారు. కొడంగల్ ప్రజలకు తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ కోట్లు ఖర్చు చేసి అధికారుల మీద దాడి చేయించారని మండిపడ్డారు. కొడంగల్ లో పరిశ్రమలు పెట్టొద్దా.. ఉద్యోగాలు ఇవ్వొద్దా.. మా పిల్లలు డాక్టర్లు కావద్దా అని అన్నారు. అడ్డం వస్తే తొక్కుకుంటూ పోతా అని అందుకే చెప్పానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్కిల్ వర్సిటీ కోసం అదానీ రూ.100 కోట్లు ఇచ్చారు. దీనిపై ప్రతిపక్షం చేసిన నానాయాగీ వల్ల ఆ మొత్తాన్ని అదానీకి తిరిగి ఇచ్చాం. రూ.100 కోట్లు తిరిగి ఇవ్వడం వల్ల రాష్ట్రానికి నష్టం. రెండు సార్లు సీఎం అయ్యి.. వందేళ్ల విధ్వంసం చేసి.. వెయ్యేళ్లకు సరిపడా మీరు సంపాదించుకున్నారు' అని సీఎం ఆరోపించారు.

(మొదటి పేజీ తరువాయి)

## నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

తన వ్యవహారశైలిపై వచ్చిన వార్తలను అల్లు అర్జున్ ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు.'నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను ఎలాంటి ర్యాలీ చేయలేదు. థియేటర్‌కు కొద్ది దూరంలో నా కారు ఆగిపోయింది. కారు ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే నేను బయటకు వచ్చి, చేతులు ఊపాను. థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీస్ లోపలికి వచ్చిన జరిగిన సంఘటన గురించి చెప్పలేదు. థియేటర్ యాజమాన్యం వచ్చి, జనాలు ఎక్కువగా ఉన్నారని చెబితే, బయటకు వచ్చేశాను. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకూ తెలియదన్నారు. మహిళ చనిపోయిన ఘటన తెలిసి కూడా ఎలా వెళ్లిపోతాను? నాకూ పిల్లలు ఉన్నారు కదా. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్ చేసి, ఆస్పత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దని వారించింది. అందుకే నేను ఆస్పత్రికి వెళ్లలేదని అన్నారు. గతంలో పలువురి హీరోల అభిమానులు చనిపోతే పరామర్శించడానికి వెళ్లాను. నా సొంత అభిమానులు చనిపోతే, వెళ్లి కలవనా? జరిగిన ఘటన విషయం తెలిసి షాక్‌లో ఉన్నా. అందుకే ఆలస్యంగా వీడియో పెట్టా. డబ్బులు అనేది ఇక్కడ విషయమే కాదు. చాలా ఈవెంట్లు పెట్టాలని అనుకున్నాం. ఈ ఘటన తర్వాత అన్నింటినీ రద్దు చేశాం. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి స్పెషల్ అనుమతి తీసుకుని, మా నాన్నను వెళ్లమని చెప్పాను. అదీ కుదరదని అన్నారు. కుదిరితే సుకుమార్‌గారిని వెళ్లమని చెప్పారు. అదీ కాదన్నారు. నేను ఆ కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని అందరూ ఆరోపిస్తున్నారు. కానీ, నా క్యారెక్టర్‌ను చాలా తక్కువ చేసి మాట్లాడుతున్నారు. ఇది మాత్రం మనసుకు తీసుకోలేకపోతున్నా. మీరు థియేటర్‌కు వచ్చి ఎంజాయ్ చేయాలని నేను సినిమాలు చేస్తున్నా. ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి పెద్ద అమౌంట్ ఫిక్స్‌డ్ చేయాలని అనుకున్నాం. అవసరమైతే ఫిజియో థెరపీ చేయించాలని అనుకున్నాం. తెలుగువారు గర్వపడేలా సినిమా చేశానని అనుకుంటుంటే, మనల్ని మనం కిందకు లాక్కుంటున్నాం"నేనెవరినీ నిందించడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టలేదు. మా సినిమాకు ప్రభుత్వం అన్ని రకాలుగా సపోర్ట్ చేసింది. అందుకు ధన్యవాదాలు. కానీ, నాపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారు. 22 ఏళ్లుగా కష్టపడి సాధించిన నమ్మకం, గౌరవం ఒక రాత్రిలో పోగొట్టారు. అందుకు బాధగా ఉంది. అంతేగానీ, నాకు ఎవరిపైనా వ్యక్తిగతంగా కోపాలు లేవు. నాకు మానవత్వం లేదనడం సరికాదు. మళ్లీ మళ్లీ చెబుతున్నా, నా వ్యక్తిత్వంపై చేసిన ఆరోపణలన్నీ 100 శాతం అబద్ధం. ప్రస్తుతం న్యాయపరమైన చిక్కులు ఉన్నందున మీ ప్రశ్నలన్నింటికీ త్వరలోనే సమాధానం చెబుతా' అని అల్లు అర్జున్ అన్నారు. 'దయచేసి అర్థం చేసుకోండి. న్యాయపరమైన సమస్యలు ఎదురవుతాయనే ఉద్దేశంతోనే మీ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అల్లు అర్జున్ వెళ్లిపోయారు. తాను చేసిన పాన్ ఇండియా మూవీని థియేటర్‌లో చూసుకుందామనే వెళ్లాడు. థియేటర్ వద్ద జరిగిన ఘటన తర్వాత మా ఇంట్లో పార్కులో ఓ మూలన కూర్చొని అదే ఆలోచనలో ఉన్నాడు. పలువురు సక్సెస్ సెలబ్రేషన్ చేస్తామని చెబుతున్నా, ఎక్కడికీ వెళ్లడం లేదు. ఒక అభిమాని కుటుంబం ఇలా అయిపోయిందని బాధపడుతున్నాడు. 22 సంవత్సరాలు కష్టపడి ఈ పేరు సంపాదించుకున్నదంతా ఒక రాత్రి, ఒక సినిమా, ఒక ప్రెస్‌మీట్‌లో రాలేదు. మూడు తరాలుగా మా కుటుంబం గురించి తెలుసు అన్నారు. అసెంబ్లీలో సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై హాట్ హాట్‌గా చర్చలు నడిచాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంధ్య థియేటర్ ఘటనలో అసలు ఏం జరిగిందనేది.. అసెంబ్లీలో వివరణ ఇచ్చారు. అంతేకాదు, సంధ్య థియేటర్ వద్ద అంత పెద్ద ఘటన జరిగి, ఓ తల్లి చనిపోయి, ఆ తల్లి కొడుకు హాస్పిటల్ ఉంటే ఒక్కరంటే ఒక్కరైనా పరామర్శకు రాలేదు. అల్లు అర్జున్ జైలు నుండి విడుదలగానే టాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తం ఆయన ఇంట్లో వాలిపోయింది అంటూ సినిమా వాళ్లపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమా వాళ్లు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు తీసుకుని వారి వ్యాపారాలు చేసుకోవచ్చు. కానీ ప్రేక్షకుల, అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడితే మాత్రం సహించం అంటూ.. సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చిన నేపథ్యంలో.. అల్లు అర్జున్ మీడియా ముందుకు వచ్చారు.

## కువైట్ ఓ మినీ ఇండియా

భారత్, కువైట్ దేశాలు అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలను కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి. కువైట్‌కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యత, సాంకేతికతను అందించడం లో భారత్ ముందంజలో ఉంది. రాబోయే కాలంలో ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయి. భారతదేశంలోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవు' అని మోదీ అన్నారు. కొవిడ్ -19 మహమ్మారి సమయంలో భారత్‌కు లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

## పరస్పర విశ్వాసంపైనే భార్యాభర్తల బంధం
### సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,డిసెంబర్21:** వివాహ బంధంపై సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల బంధం అనేది పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జంట దాదాపు 20 ఏళ్లుగా దూరంగా ఉంటోంది. గతంలో వీరిద్దరికి విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తాజాగా ఈ కేసును పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం.. హైకోర్టు ఆదేశాలను సమర్థించింది. 'వివాహ బంధం అనేది పరస్పర విశ్వాసం, సహచర్యం, భాగస్వామ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుంది. ఈ కేసులో దంపతులు ఇవేమీ లేకుండా చాలా కాలంగా వేర్వేరుగా ఉంటున్నారు. ఇద్దరి మధ్య విరోధాలు కనిపిస్తున్న నేపథ్యంలో బంధాన్ని పునరుద్ధరించే అవకాశం లేదనేది స్పష్టమవుతోంది' అని పేర్కొంది.

## కొత్త సంవత్సరం వేళ డ్రగ్స్ కలకలం

ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్‌ను మన రాష్ట్రంలోకి రావడానికి ముందే అడ్డుకోగలుగుతున్నామని తెలిపారు. గత 15 రోజుల కాలంలో 641 కిలోల గంజాయి, 15 కిలోల గంజాయి చా÷-లకెట్లు, 1600 గ్రాముల హాష్ ఆయిల్, 1383 గ్రాముల ఎండిఎంఏ, 1000 గ్రాముల ఓపీఎం చరాస్, 53 గ్రాముల పాపిస్ట్ర ను పట్టుకున్నామని తెలిపారు. 44 గ్రాముల హెరాయిన్‌తో పాటు 148 కేసులను రిజిస్టర్ చేసి 315 మంది నేరస్తులను అరెస్ట్ చేశామని చెప్పారు. అలాగే ఈవెంట్ ఆర్గనైజర్లు డీజే ప్లేయర్ల ట్రాక్ రికార్డు చెక్ చేసుకోవాలన్నారు. ఈవెంట్లలో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య హెచ్చరించారు. మరోవైపు సంగారెడ్డి జిల్లాలో భారీగా నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. దీనిపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ మీడియాతో మాట్లాడుతూ.. టీజీఎన్ఏబీ, సంగారెడ్డి పోలీసుల జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని.. సుమారు 70 లక్షల విలువచేసే నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను పట్టుకున్నారని తెలిపారు. మహమ్మద్ సలీం, ముఖేష్ దుబె అనే ఇద్దరు డ్రగ్ ఫెడ్లర్స్‌ను అరెస్ట్ చేశారన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కస్టమర్లకు డ్రగ్స్ సప్లై చేయడానికి నిందితులు వచ్చారని.. షేక్ అమీర్ అనే వ్యక్తికి 1000 గ్రాముల డ్రగ్స్‌ను అమ్మేందుకు ప్రయత్నం చేశారన్నారు. పక్కా సమాచారంతో ఇస్నాపూర్ వద్ద నిందితులను అరెస్టు చేశామన్నారు. ఢిల్లీలో ఉంటున్న నైజీరియన్‌లు జెమ్మి జెన్నీ అనే వ్యక్తులు వద్ద నుంచి నిందుతులు డ్రగ్స్ కొనుగోలు చేశారన్నారు. ముంబైకి చెందిన మరో వ్యక్తి రైస్ కాన్ అనే వ్యక్తి కూడా డ్రగ్స్‌ను నగరానికి తీసుకొచ్చి అమ్ముతున్నాడని నేరస్తులు తెలిపారన్నారు. నిందితులు వద్ద నుంచి కిలో ఎండిఎంఏ డ్రగ్స్‌తో పాటు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడ్డ నిందితులపై గతంలో డ్రగ్స్ కేసులు ఉన్నాయన్నారు. ప్రజారవాణా మార్గం ద్వారా నిందితులు డ్రగ్స్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చారని తెలిపారు. ఢిల్లీలో కిలో వెయ్యి రూపాయలకు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో అత్యధిక ధరకు అమ్ముతున్నారన్నారు. వినియోగదారులను గుర్తించి వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ స్పష్టంచేశారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

గత ప్రభుత్వం.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో... సాగులో లేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, జాతీయ రహదారుల కింద పోయిన భూములు.. పరిశ్రమల్లోని భూములు ఇలాంటి వాటన్నింటికీ రైతు బంధు కింద.. అనర్హులకు కూడా డబ్బులు ఇచ్చారన్నారు. కేసీఆర్ హయాంలో 72 వేల కోట్లు రైతు బంధు కింద చెల్లిస్తే.. అందులో 22 వేల 606 కోట్ల రూపాయలు అనర్హులకే చెల్లించారన్నారు. ఈ 22 వేల 606 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ పార్టీ నేతలు దోచుకున్నారన్నారు. ఇలాంటి తప్పిదాలు అన్నింటినీ సవరించి.. కొత్త విధానాలు రూపొందించి.. అర్హులకే రైతు బంధు సాయం అందించే విధంగా ప్రణాళిక రచిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత.. 2025 జనవరి నెలలో కొత్త విధివిధానాలతో రైతు బంధు నిధులు విడుదల చేస్తామన్నారు. నిజమైన రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. హైదరాబాద్ లో అసలు వ్యవసాయమే లేదని.. ఇలాంటి హైదరాబాద్ సిటీలోనూ రైతు బంధు కింద డబ్బులు దోచుకుని తిన్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.రైతు భరోసాపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు.'రైతు సమాజాన్ని ఆదుకునేందుకు మా ప్రభుత్వం ముందు ఉంటుంది. గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ఈ పథకాన్ని తెచ్చారు. సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారు. దీని ద్వారా రూ.22,600 కోట్ల ఆయాచిత లబ్ది చేకూర్చారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ ఇచ్చారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..?' అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు.

గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ఈ పథకాన్ని తెచ్చారు. సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారు. దీని ద్వారా రూ.22,600 కోట్ల ఆయాచిత లబ్ది చేకూర్చారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ ఇచ్చారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..?' అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు.'జమీందార్లు, భూస్వాములకు రైతు బంధు ఇవ్వాలా..? మీరు ఇచ్చారు కాబట్టి.. మమ్మల్నీ రాళ్లు, గుట్టలకు రైతు బంధు ఇవ్వాలంటున్నారు. భారాసను ఆదర్శంగా తీసుకోవాలని అంటున్నారు. వారిని ఆదర్శంగా తీసుకుంటే మేం కూడా ప్రతిపక్షంలోనే ఉండేవాళ్లం. 2023లో అధికారం.. 2024లో డిపాజిట్లు కోల్పోయిన మీరు మాకు ఆదర్శం కాదు. నిజమైన లబ్దిదారులెవరికీ అన్యాయం జరగకూడదు' అని సీఎం అన్నారు.'రైతుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర తొలి స్థానంలో ఉంది. తెలంగాణ రెండో స్థానంలో ఉంది. భారాస పాలనలో 3 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యలు తగ్గించామని చెబుతున్నారు. అబద్దాలు చెప్పే సంఘానికి అధ్యక్షుడు అసెంబ్లీకి రాలేదు. ఆ సంఘానికి ఉపాధ్యక్షుడు అసెంబ్లీకి వచ్చారు' అని సీఎం ఎద్దేవా చేశారు. రైతు భరోసా పథకంపై వివిధ అంశాలను ఆయన వెల్లడించారు. రైతు భరోసా పై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, ఇందిరాగాంధీకి ఉన్న చరిత్ర అందరికీ తెలుసునని అన్నారు. రైతు బందు ఉద్దేశం వ్యవసాయ పెట్టుబడికి సహాయం చేయడమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద రూ. 72 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అయితే, ఈ పథకంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం కొనసాగించారు. కేసీఆర్ అనుభవం, నాయకత్వాన్ని మేము అంగీకరిస్తున్నాం. కానీ, కొన్ని ముఖ్యమైన అంశాలను తెలుసుకోవాలని.. కేవలం గొప్పగా మాట్లాడటం కాదు, పేద రైతు వరకు ప్రభుత్వ పథకాలు అందించాలని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి తన నాయకత్వంలో రైతుల రుణమాఫీ చేయడం విధానాన్ని తెలిపారు. మేము రైతుల రుణమాఫీకి ముందుగానే చర్యలు తీసుకున్నామని, రైతులపై వడ్డీ భారం ఉండకూడదు కాబట్టి మేము ముందుగానే పని చేశామని ఆయన అన్నారు. ఆ తరువాత స్విస్ బ్యాంకులోని బిల్లులపై విమర్శలు గుప్పించిన ఆయన, రాజకీయ నాయకులు స్విస్ బ్యాంకుకు కూడా అప్పు ఇచ్చే స్థాయిలో ఉన్నారు. 8 వేల కోట్లు కూడా లేవని కేసీఆర్ సభలోనే చెప్పారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చివరగా, తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితిపై కూడా మాట్లాడారు. రూ. 72 వేల కోట్లు అప్పులు చేసిన 16 మంది ముఖ్యమంత్రులు వాటి మీద పద్ధతి లేకుండా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు.

## పుష్పా-2 ఘటన ఎంతో కలిచివేసింది...

ఇంకా అక్కడే ఉంటే మరింత ప్రమాదం జరుగుతుందని సినీహీరో అల్లుఅర్జున్‌కు చెప్పిన పోలీసులు ఇప్పటికే ఒకరు చనిపోయారు, ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని చెప్పినా కూడా వెళ్లకుండా ఉండటంతో మీరు ఇక్కడే ఉంటే అరెస్టు చేయాల్సి వస్తుందని అనడంతో అప్పుడు వెళ్లిపోయారన్నారు. అది కూడా వెళ్లే సమయంలో ఓపెన్‌టాప్ జీపులో చేతులు బయటకు ఊపుతూ కనీసం ఎవరూ చనిపోయారు, ఎవరూ గాయాలు పాలయ్యారు అని చూడకుండా ఉండటం ఎంత వరకు సబబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికీ ప్రమాదంలో గాయపడిన బాబు పరిస్థితి ఆందోళన కరంగా ఉందని కనీసం సినీ పెద్దలు కానీ, రాజకీయ ప్రముఖులు కానీ వెళ్ల లేదని ఇదా అధ్యక్ష మానవత్వం అంటే అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్కరోజు జైలులో ఉన్నందుకు అల్లుఅర్జున్‌కు పదుల సంఖ్యలో పరామర్శలు, ప్రభుత్వంపైన విమర్శలు చేస్తున్నారని, అల్లుఅర్జున్ ఏమైనా గాయపడ్డారా..? ఏమైనా జరిగిందా..? అని నిలదీశారు. ఒక్క రోజు జైలులో ఉంటేనే మీకు అలా ఉంటే అక్కడ ఒకరి ప్రాణం పోవటంతో, ఏమీన తెలియని చిన్నారి కోమాలోకి వెళ్లిపోతే బాధ కలగదా అని అన్నారు. అల్లుఅర్జున్‌ను కావాలనే ప్రభుత్వం అరెస్టు చేసిందని పదేళ్లు పాలించిన ఒక నాయకుడు ట్వీటర్‌లో ఇష్టం వచ్చినట్లు కామెంట్లు పెడుతున్నారని, సమాజం ఎటువైపు పోతుందని ఆయనకు కనీస మానవత్వం కూడా లేదా అని ప్రశ్నించారు. అదే మన ఇంట్లో ఇలాంటి ఘటన జరిగితే మనం ఊరుకుంటామా అని అన్నారు. మరీ అలాంటప్పుడు సినీ హీరోలను అరెస్టు చేయవద్దని ఏమైనా చట్టాలు ఉన్నాయా.. లేకపోతే చేయండి అధ్యక్షా.. అలానే చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఒకింత అసహనానికి లోనయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన చట్టం ప్రకారం పోలీసులు నడుచుకుంటారని వారు రాజకీయ నాయకులా.. సినీ హీరోలా అని చూడరని అన్నారు. నిజంగా హీరోలంటే తెరపైన కాదు.. నిజజీవితంలో ఎలా ఉండాలో చూపిస్తే వారిని ప్రేమిస్తే అభిమానులకు మేలు జరుగుతుందని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా అర్థంపర్థంలేని కామెంట్లు చేయకుండా కనీస మానవత్వాన్ని చాటుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

**ఇలాంటి ఘటనలు ఎవరూ హర్షించరు : అక్బరుద్దీన్**

సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనను మానవత్వం ఉన్న ఎవరూ హర్షించరని, దానికి బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ అన్నారు. మనకు పిల్లలు ఉన్నారని, ఇలాంటి ఘటనను తీవ్రంగా వ్యతిరేకించాల్సిందేనని అన్నారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు చెప్పారు. సినీ ప్రముఖులు కూడా ఆ బాలుడిని పరామర్శించకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఇంకా ఘటనకు బాధ్యులైన వారికే సానుభూతి పలకడం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ఎటువంటి సందేహాలు అవసరం లేదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## రైతుబంధుపై వాడీవేడీ చర్చ

సాగు విస్తీర్ణం పెరగాలనే ఉద్దేశంతోనే రైతుబంధు ఇచ్చామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. '201920లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలుంది. 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలని నివేదికలో చెప్పారు. రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వం ఇచ్చిన నోట్ స్పష్టం చేస్తోంది. 4.50 లక్షల మంది గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చాం. పోడు పట్టాలున్న గిరిజనులకు రైతుబంధు ఇస్తారో.. లేదో ప్రభుత్వం చెప్పాలి. రైతుబంధుకు కోతలు పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. లేకపోతే.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి గురించి మంత్రి చెప్పేవారు కాదు. తెలంగాణలో పీఎం కిసాన్ సమ్మాన్ 20 శాతం మంది రైతులకే వస్తోంది. రైతుబంధు యథాతథంగా ఇస్తామంటే.. ఈ చర్చ ఎందుకు? పత్తి, కంది 8 నెలల పంట.. ఆర్థిక సాయం ఒక పంటకు ఇస్తారా? రెండు పంటలకు ఇస్తారా అనేది ప్రభుత్వం చెప్పాలి. పామాయిల్, మామిడి, ఉద్యాన పంటలకు రైతుభరోసా ఇస్తారా? 3 పంటలు సాగు చేసే రైతులకు మూడు విడతలుగా ఇస్తారా? మూడో పంటకు ఇవ్వాలని గతంలో రేవంత్ అన్నారు.అసెంబ్లీ సమావేశాలు పది రోజులు పొడిగించాలి. ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథపై చర్చ చేపట్టాలి. నల్గొండ జిల్లా అభివృద్ధిపై కూడా ఒకరోజు చర్చ చేపట్టాలి. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా? భారాస హయాంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని తప్పుదోవ పట్టిస్తున్నారు. భారాస పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 24 గంటలు ఇస్తున్నట్లు ప్రకటనలు గుప్పిస్తున్నారు. సభ వాయిదా వేసి నల్గొండ జిల్లాకు వెళ్లి పరిస్థితులు పరిశీలిద్దాం. 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు చూపెడితే భారాస శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తుంది. రైతుబంధు మీద కాంగ్రెస్ విపరీతమైన దుష్ప్రచారం చేసింది. రైతు బతుకును మార్చిన గేమ్ ఛేంజర్ రైతుబంధు' అని కేటీఆర్ అన్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారిగా రజిత

## బాధ్యతల స్వీకరణ

**వేములవాడ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా డాక్టర్ రజితను నియమించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎఫ్ ఏ సీ గా ఉన్న డాక్టర్ వసంత రావు స్థానంలో డాక్టర్ రజిత ఈ మేరకు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సేవలో ప్రముఖ ఫిలిం డైరెక్టర్ పైడిపల్లి వంశీ




**వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఫిలిం డైరెక్టర్ పైడిపల్లి వంశీ, సతీ సమేతంగా కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మైత్రి నిలయంలో, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు దాసరి దేవేందర్, హింగే శ్రీనివాస్ లు, డైరెక్టర్ వంశీకి రాజన్న చిత్రపటం అందజేశారు. అనంతరం డైరెక్టర్ పైడిపల్లి వంశీ, మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఇంటి ఇలవేల్పుగా భావిస్తామని, కోరిన కోరికలు తీర్చే రాజన్న ను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తాను కూడా ఈ వేములవాడ ప్రాంతానికి చెందిన వ్యక్తి నేనని అన్నారు. వారి వెంట కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, కిషన్ రెడ్డి, తదితరులు ఉన్నారు..

## రాజన్న ఆలయ ఉద్యోగి పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించిన ఆలయ ఉద్యోగుల సంఘం



**వేములవాడ:**
రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కే శ్రీనివాస్ రెడ్డి పదవి విరమణ గావించిన సందర్భముగా ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కే శ్రీనివాస్ రెడ్డిని ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ మరియు ఆలయ ఈ రాజేష్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీమతి జయకుమారి మరియు పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్లు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కే శ్రీనివాస్ రెడ్డి ఈరోజు పదవి విరమణ గావించిన సందర్భముగా ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కే శ్రీనివాస్ రెడ్డిని ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ మరియు ఆలయ ఈ రాజేష్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీమతి జయకుమారి మరియు పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్లు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలోనేడు 12వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

### నందికమన్ చౌరస్తా నుంచి రాజన్న ఆలయం వరకు పాదయాత్ర






**వేములవాడ** సమగ్ర శిక్ష దీక్ష శనివారం 12వ రోజుకు చేరుకుంది. దీక్షలో భాగంగా శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు వేములవాడ నంది కమాన్ నుంచి రాజన్న ఆలయం వరకు పాదయాత్ర చేశారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ప్రభుత్వం వారిని రెగ్యులర్ చేయాలని, అంతవరకు పే స్కేల్ అమలయ్యేలా చూడాలని ఈ సందర్భంగా వారు రాజన్నను వేడుకున్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కి తమ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ఇచ్చిన హామీలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు గ్రామాల్లో,పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్, బిట్స్ నిర్వహించాలి

**విధి నిర్వహణలో ఉత్తమా ప్రతిభ కనబర్చిన అధికారులకు,సిబ్బందికి ప్రశంశ , ప్రోత్సాహకాలు..**

**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..**



**వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరాల నియంత్రణకు గ్రామాల్లో,పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, జిల్లాలో నేరాలు జరుగుతున్న తీరు,ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రతి రోజు సాయంత్రం సమయంలో బీట్స్ (గస్తీ) ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి ముందస్తు నేరా నియ ంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ జిల్లా ఎస్పీ మహాజన్ సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. దొంగతనాలపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని, దొంగతనం కేసులల్లో ప్రతి రోజు కేసుల చెదనలో భాగంగా అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ,ఎస్ ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేధించాలని, ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోని ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమా ప్రతిభ కనబర్చిన అధికారులకు,సిబ్బందిని అందినదించి ప్రశంశ ప్రోత్సాహకాలు అందించారు.

ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు , ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో కొబ్బరి బోండాలు కొట్టే కత్తితో వ్యక్తిని హతమార్చిన నిందితుడు కటకటాలు

**రషీద్ హత్య కేసును చేదించిన వేములవాడ పోలీసులు సిఐలు వీర ప్రసాద్, శ్రీనివాస్, ఎస్సైలు మారుతి, రమేష్ లను అభినందించిన ఏఎస్పీ**



**వేములవాడ:**
వేములవాడ పట్టణంలో ఈనెల 18న దారుణ హత్యకు గురైన రషీద్ హత్య కేసును పోలీసులు ఎంతో చాకచక్యంగా చేదించారు. నిందితున్ని ఈరోజు పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు ఏఎస్పి శేషాద్రిని రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. మనోహర్ అనే వ్యక్తి తన భార్యతో కరీంనగర్ లో డాక్యుమెంట్ రైటర్ గా పనిచేస్తున్న రషీద్ అనే వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే నేపంతోనే హత్యకు చేశాడని వివరించారు. దుబాయ్ లో ఉన్నటువంటి మనోహర్ తన భార్యతో రషీద్ అక్రమ సంబంధం పెట్టుకున్న విషయాన్ని తెలుసుకొని 45 రోజుల క్రితం వేములవాడకు వచ్చి రషీద్ కదలికలను గమనించాడు. తన భార్యతో రూమ్ లో ఏకాంతంగా ఉన్నటువంటి సమయంలో కొబ్బరి బొండాలు కొట్టే పదునైన కత్తితో రషీద్ పై దాడికి దిగడంతో రషీద్ అక్కడికక్కడే మృతి చెందిన విషయాన్ని నిర్ధారించుకొని పారిపోయాడని వివరించారు. నిందితుని కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చేయగా ఈరోజు శనివారం పట్టణంలోని మల్లారం రోడ్డులో నిందితుడు మనోహర్ ను పట్టుకుని రిమాండ్ కు తరలిస్తున్నట్లు మీడియాతో శేషాద్రిని రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసును చేదించిన పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ శ్రీనివాస్ ఎస్సైలు మారుతి, రమేష్ పోలీస్ సిబ్బందిని ఏఎస్పి అభినందించారు.

## వేములవాడలోట్రాఫిక్ ఎస్సై దిలీప్ ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు



**వేములవాడ :** వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులో ఫంక్షన్ హాల్ దగ్గర ట్రాఫిక్ ఎస్సై దిలీప్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయినా, వాహన అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై దిలీప్ హెచ్చరించారు. దీంట్లో భాగంగా పలువురు వాహనదారులకు జరిమానాలు కూడ విధించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శాసన సభ పదినిమిషాల ఆలస్యాన్ని తప్పుబట్టిన హరీశ్‌రావు

### గత ప్రభుత్వంలో ఏనాడూ ఇలా జరగలేదు

**హైదరాబాద్,డిసెంబర్ 21 :** గత ప్రభుత్వం హయాంలో ఏనాడూ శాసన సమావేశాలు ఆలస్యంగా ప్రారంభం కాలేదని, ప్రజాప్రతినిధులే సభా నిబంధనలు పాటించకుంటే ఎలా అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడారు. సమయం 10:10 కావొచ్చింది. ఈ సెషన్‌లో ఏ ఒక్క రోజు కూడా అసెంబ్లీ పది అంటే పది గంటలకు ప్రారంభం కాలేదు. మీరు లాస్ట్ సెషన్ చూడండి.. పదేండ్లు సభ నడిపితే.. పది అంటే పది గంటలకు కచ్చితంగా ఠంచన్‌గా సభ నడిపాం. సభ సమయ పాలన పాటించడం ముఖ్యం. ప్రతి రోజు ఈ సెషన్‌లో 5, 10, 15 నిమిషాలు ఆలస్యంగా సభ ప్రారంభం కావడం కరెక్ట్ కాదు. సభ అందరికీ ఆదర్శంగా ఉండాలి. మనమే ఇలా ఆలస్యంగా నడపడం కరెక్ట్ కాదని మనవి చేస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనంతరం స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు.

# ప్రపంచం మెచ్చిన భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

**(22 డిసెంబర్ : "జాతీయ గణితశాస్త్ర దినోత్సవం" సందర్భంగా)**

భారతీయ గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ 125వ జయంతి సందర్భంగా 2012లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటనకు స్పందనగా ప్రతి ఏట 22 డిసెంబర్‌న దేశవ్యాప్తంగా విద్యాలయాలు, యూనివర్సిటీలు, పౌరసమాజం ఘనంగా "జాతీయ గణితశాస్త్ర దినోత్సవం (నేషనల్ మ్యాథమాటిక్స్ డే)" నిర్వహించడం కొనసాగుతున్నది. మానవ జీవన విధానంతో పాటు శాస్త్రసాంకేతిక అభివృద్ధికి గణితశాస్త్రం నిర్వహిస్తున్న పాత్రను ప్రచారం చేయడం, యువతతో పాటు విద్యార్థిలోకంలో రామానుజన్ స్ఫూర్తిని రగల్చడానికి జాతీయ గణితశాస్త్ర దినం దోహదపడే విధంగా నిర్వహించడం జరుగుతోంది. అతి క్లిష్టమైన సంఖ్య సిద్ధాంతం, అనంత శ్రేణులు, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, పార్టీషన్ థియరీ, రామానుజన్ నెంబర్ లాంటి పలు గణిత సూత్రాలను ప్రతిపాదించిన శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభకు ప్రపంచ గణిత శాస్త్రవేత్తలు సహితం తమ అంగీకారాన్ని తెలుపడంతో భారతీయులందరికీ గర్వకారణం. ఉన్నత పాఠశాల విద్యను సహితం చక్కగా అభ్యసించని బాల గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చూపిన గణిత ప్రతిభ మనల్ని ఆశ్చర్యానికి గురి చేస్తున్నది.



22 డిసెంబర్ 1887న నేటి తమిళ నాడు ఈరోడ్ పట్టణంలోని తమిళ అయ్యంగార్ బ్రాహ్మణ కుటుంబంలో కమలతమ్మల్ – కుప్పుస్వామి దంపతులకు జన్మించిన శ్రీనివాస రామానుజన్ చిన్నతనం నుంచే స్వయం–శిక్షణతో గణితంలో రాణించడం జరిగింది. పాఠశాల విద్యను కూడా ఒక పద్దతిలో అభ్యసించక పోవడం, ఇతర సబ్జెక్టుల్లో మక్కువ చూపకపోవడంతో ఎలాంటి పట్టా పొందలేక పోయారు. తన 11వ ఏటి నుంచే త్రికోణమితి, జ్యామితి లాంటి గణిత అంశాల్లోఅత్యంత ప్రతిభ కనబర్చుతూ పలు గణిత ప్రతిపాదనలు చేస్తూ అనేక గుర్తింపులు పొందడం జరిగింది. మద్రాస్ యూనివర్సిటీ నుంచి స్కాలర్‌షిప్ పొందిన రామానుజన్ ఇతర సబ్జెక్టుల్లో ఆసక్తి చూపకపోవడంతో డిగ్రీ పొందలేకపోయారు. 1911లో ఇండియన్ మ్యాథ్స్ జర్నల్‌లో పరిశోధన వ్యాసాన్ని సమర్పించినా రామానుజన్ ప్రపంచ గణిత మేధావుల దృష్టిని ఆకర్షించగలిగారు.


1913లో బ్రిటీష్ గణిత శాస్త్రవేత్త జిహెచ్ హార్డీ దృష్టిని ఆకర్షించిన శ్రీనివాసన్ రామానుజన్ కేంబ్రిడ్జ్ ట్రినిటీ కళాశాల స్కాలర్‌షిప్‌ను పొంది 1914లో ఇంగ్లాండ్‌కు చేరి హార్డీతో కలిసి గణిత పరిశోధనలు చేయడం ప్రారంభించాడం, తాను ప్రతిపాదించిన గణితశాస్త్ర సిద్దాంతాలు పలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం కావడం, 1918లో రాయల్ సొసైటీ ఆఫ్ లండల్ సభ్యత్వం పొందడం జరిగింది. 1917లో టిబీ సోకడం, అనారోగ్యాల పాలుకావడంతో 1919లో భారత్‌కు తిరిగి వచ్చారు. తన 32వ ఏట 26 ఏప్రిల్ 1920 రోజు తుది శ్వాస విడిచిన రామానుజన్ రాసిన మూడు నోట్‌బుక్స్‌లో ప్రతిపాదితమయిన పలు గణిత అంశాలు నేటికీ శాస్త్రవేత్తలకు నేటికీ కొరకరాని కొయ్యలుగానే మిగిలిపోయాయి.

రామానుజన్ 137వ జన్మదిన వేడుకల శుభవేళ నేడు సమస్త భారత పౌర సమాజంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత గణితవేత్తలా సహితం శ్రీనివాసన్ ప్రతిభకు సలాంలు కొడుతున్నారు. మూడు దశాబ్దాల కొద్ది కాలం పాటు మాత్రమే జీవించిన రామానుజన్ ప్రపంచ గణితశాస్త్ర పేజీల్లో సుస్థిర స్థానాన్ని పదిల పరుచుకొని ప్రపంచ యువతకు మార్గదర్శకులుగా, గణితశాస్త్ర అధ్యయనశీలురకు కూడా దేదీప్యమాన దారి దీపంగా నిలుస్తున్నారు.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

## ఇక గంటలోపే తిరుమల శ్రీవారి దర్శనం..
# టీటీడీ సరికొత్త ప్లాన్ రెడీ!

**హైదరాబాద్ :**కలియుగ వైకుంఠం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం ఇప్పుడు చాలా ఈజీగా మారనుంది. క్యూలైన్‌లలో గంటల తరబడి వేచి చూడాల్సిన పని లేకుండా కేవలం గంటలోపే దర్శనం చేసుకుని బయటకు వచ్చేయొచ్చు. శ్రీవారి దర్శనాన్ని మరింత సౌలభ్యం చేసేందుకు బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో టీటీడీ సరికొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో దర్శనాలు పూర్తి చేసేలా కార్యచరణను టీటీడీ అధికా రులు రూపొందించారు.అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని శ్రీవారి దర్శనానికి గురువారం నుంచే ప్రయోగాత్మకంగా అమలు చేయడం ప్రారంభించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. వారం రోజుల పాటు ఈ టెక్నాలజీని ప్రయోగాత్మంగా పరిశీలి స్తున్నా మని చెప్పారు. ఈ ప్రక్రియ విజయ వంతమైతే ఈ నెల 24వ తేదీన జరగబోయే పాలక మండలిలో దీనికి ఆమోదం తెలపనున్నట్లు పేర్కొన్నారు.ఏఐ టెక్నాలజీతో దర్శనం ఎలా అంటే..గంటలోపే దర్శనం చేయించడానికి మొదటగా భక్తుల ఆధార్ కార్డు నంబర్, ఫేస్ రికగ్నేషన్ రసీదు ఇస్తారు. అందులో వారికి శ్రీవారి దర్శన సమయాన్ని సూచిస్తూ ఒక టోకెన్ అందిస్తారు. ఈ టోకెన్ తీసుకున్న సందర్శకులు వారికి సూచించిన సమయానికి నేరుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకు చేరుకోగానే ఫేస్ రికగ్నిషన్ ఎంట్రన్స్‌లో స్కానింగ్ అనంతరం క్యూ లైన్‌లోకి పంపుతారు. గంట సమయంలోపే స్వామివారి దర్శనం పూర్తవుతుంది.




ఈ టోకెన్ల జారీకి దాదాపు 45 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. సిబ్బందితో పని లేకుండా ఏఐ టెక్నాలజీని తిరుమల కొండపై అమలు చేయనున్నారు. ఈ విధానం అమలుకు ఏఐ సాఫ్ట్‌వేర్‌ను అందించేందుకు నాలుగు విదేశీ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. వాటి ద్వారా ఏర్పాట్లు చేశారు. ఈ విధానం సక్సెస్ అయితే భక్తులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. అయితే క్యూలైన్లను మెయింటైన్ చేయడమే కాకుండా, వీఐపీలను ఎంతగా నియంత్రిస్తే అంతగా భక్తులకు సరైన సేవలు అందే అవకాశం ఉందని బీఆర్ నాయుడు ట్విట్టర్(ఎక్స్) వేదికగా అభిప్రాయపడ్డారు.

# మార్చి నెల శ్రీవాణి, ఎస్ఈడీ కోటా విడుదల తేదీల్లో మార్పు




**తిరుమల :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో జనవరి 10 నుంచి 19 వరకు పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి శ్రీవాణి టికెట్లను డిసెంబరు 23న తేదీ ఉదయం 11 గంటలకు ఆన్ లైన్ లో విడుదల చేయనున్నట్లు టీటీడీ అధికా రులు తెలిపారు. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను డిసెంబరు 24న విడుదల చేయనున్నట్లు వివరించారు.ఈ నేపథ్యంలో మార్చి నెల శ్రీవాణి, ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటా విడుదల తేదీలను మార్చినట్లు వెల్లడించారు. ఈనెల 25న ఉదయం 11 గంటలకు మార్చి నెల శ్రీవాణి టికెట్ల కోటాను, 26న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను విడుదల చేయనున్నారు. అదే రోజు సాయంత్రం 3 గంటలకు తిరుమలలోని వసతి గదుల కోటాను విడుదల చేస్తామని వివరించారు. మార్పును గమనించి టీటీడీ వెబ్ సైట్ మాత్రమే టికెట్లను బుక్ చేసుకోవాలని భక్తులకు సూచించారు.తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 65,299 మంది భక్తులు దర్శించుకోగా 20,297 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.75 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. ప్రస్తుతం భక్తులు కంపార్టుమెంట్ల ద్వారా కాకుండా నేరుగా దర్శనానికి క్యూలైన్లో నిలబడ్డారని వివరించారు.

# కారుపై పడిన కంటెయినర్ ట్రక్కు.. ఆరుగురు దుర్మరణం




**హైదరాబాద్ :**కంటెయినర్ ట్రక్కు కారుపై జారిపడి ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని నీలమంగళ పట్టణ సమీపంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. మరణించిన ఆరుగు రిలో ఇద్దరు చిన్నారులున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నీలమంగళ పట్టణానికి చెందిన ఓ కుటు ంబం గత అక్టోబర్‌లో కొత్త కారును కొనుగోలు చేసింది. శనివారం ఉదయం కారులో జాలీగా తిరిగొద్దామని కుటుంబంలోని నలుగురు బయలుదేరారు.వారి కారు జాతీయ రహదారి నాలుగుపై వెళ్తుండగా.. బెంగళూరు నుంచి తుమకూరు వెళ్తున్న కంటెయినర్ ట్రక్కు వారికి సమాంతరంగా వచ్చింది. అదే సమయంలో కంటెయినర్ ట్రక్కు ముందు వెళ్తున్న కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన పాల ట్రక్కును ఢీకొట్టింది. ఆ వెంటనే అదుపుతప్పి పక్కనే వెళ్తున్న కారు, బైకుపైకి ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని నలుగురు, బైకుపై వెళ్తున్న
ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని, ప్రస్తుతం మృతదేహాలు నీలమంగళ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నాయని బెంగళూరు రూరల్ ఎస్పీ సీకే బాబా తెలిపారు. నడిరోడ్డుపై ఘోర ప్రమాదం జరగడంతో జాతీయ రహదారిపై మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయిందని ఆయన చెప్పారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసిన పనిలో ఉన్నారని అన్నారు.

# ఇకపై టికెట్ల పెంపు.. బెనిఫిట్ షోలు బంద్.. అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి ప్రకటన

**హైదరాబాద్ :**ఇకపై సినిమా విడుదలకు ముందు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. టికెట్ల రేటు పెంపునకు కూడా అనుమతి ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. శనివారం నాడు మంత్రి శాసన సభలో మాట్లాడుతూ.. ఇక మీదట హీరోలు కూడా థియేటర్లకు వెళ్లవద్దని సూచించారు.పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో మరణించిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్థిక సాయం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ నుంచి ఈ డబ్బులు అందజేస్తామని పేర్కొన్నారు. తొక్కిసలాలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్ వైద్య ఖర్చులను మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రేవతి కుటుంబానికి పరిహారం ఇస్తానని చెప్పి అల్లు అర్జున్ హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు.బిగ్ బ్రేకింగ్ న్యూస్‌మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి కూడా సినిమాలకు ప్రత్యేక మినహాయింపులు ఉండవని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అల్లు అర్జున్ అంశంపై స్పందించిన రేవంత్ రెడ్డి.. " సినిమాలు తీసుకోండి.. వ్యాపారం చేసుకోండి.. ప్రభుత్వం నుంచి రాయితీలు పొందండి.. ప్రోత్సాహకాలు అందుకోండి.. షూటింగ్‌లకు ప్రత్యేక అనుమతులు తీసుకోండి.. కానీ ప్రజల ప్రాణాలు పోతుం టే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. ప్రజల ప్రాణాలు పోయేఅని స్పష్టం చేశారు.



# యూజ్డ్ కార్లపై జీఎస్టీ పెంపు!బీ ఈ ప్రొడక్ట్స్ పై పన్నుల్లో మార్పులుబీ జీఎస్టీ కౌన్సిల్ భేటీ హైలైట్స్ ఇవే..

**హైదరాబాద్ :** రాజస్థాన్ లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్ డేట్స్ ను ప్రవేశపెట్టారు.55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం విశేషాలు55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. ఆ వివరాలు..పాప్ కార్న్ టాక్సేషన్: ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ, క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు.ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్: తుది వినియోగంతో సంబంధం లేకుండా జీఎస్టీ రేటును మునుపటి 18% నుండి 5% కు తగ్గించారు.ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఏసిసి) బ్లాక్స్: 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు జీఎస్టీ 18% నుండి 12 శాతానికి తగ్గించారు.యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలు: చిన్న



పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతోసహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది.మంత్రులు, సీఎంలు హాజరుకేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరితో పాటు పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు ధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రుల బృందం మధ్య చర్చల తరువాత మరింత సమీక్ష అవసరమని పేర్కొంటూ బీమా సంబంధిత జీఎస్టి మార్పులకు సంబంధించిన నిర్ణయాలను వాయిదా వేయాలని కౌన్సిల్ నిర్ణయించినట్లు వివిధ మీడియా నివేదికలు తెలిపాయి. దీనిపై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందని కొందరు సభ్యులు చెప్పారు. మేము జనవరిలో మళ్లీ సమావేశమవుతాము" అని బీమాపై జీవోఎంకు నేతృత్వం వహిస్తున్న బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి చెప్పారు. మంత్రుల బృందం అధ్యయనంశనివారం జరిగిన 55వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్ను రేట్లను తగ్గించే నిర్ణయాన్ని జీఎస్టీ కౌన్సిల్ వాయిదా వేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో మరిన్ని సాంకేతిక చర్చలు అవసరమని కౌన్సిల్ సభ్యులు అంగీకరించారు. దీనిపై అదనపు చర్చల నియమించింది.

# లైఫ్ టైం ఫ్రీ క్రెడిట్ కార్డులను ఆఫర్ చేస్తున్న హెచ్డీఎఫ్సీ బ్యాంక్బీ జనవరి 16 వరకే అవకాశం

**హైదరాబాద్ :**హెచ్డీఎఫ్సీ బ్యాంక్ తన మిలీనియా, డైనర్స్ క్లబ్ ప్రివిలేజ్, బిజ్ గ్రో, పిక్సెల్ ప్లే, పిక్సెల్ గో క్రెడిట్ కార్డులను లైఫ్ టైం ఫ్రీ ఆఫర్ తో అందిస్తోంది. ఈ ఆఫర్ ను పొందాలనుకున్న కస్టమర్లు జనవరి 16, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలి. అలాగే, మొదటి ఏడాది 'రీగాలియా గోల్డ్'ను ఉచితంగా అందించే ఆఫర్ కూడా ఉంది. "16 జనవరి 2025 లోపు దరఖాస్తు చేసుకున్నవారికి జీవితకాల ఉచిత ఆఫర్ చెల్లుబాటు అవుతుంది" అని బ్యాంక్ తెలిపింది.రుసుములేవీ ఉండవ హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఈ సంవత్సరం పండుగ సీజన్ లో ఎటువంటి వార్షిక రుసుము లేదా ఇతర ఛార్జీలు లేకుండా తన ప్రజాదరణ పొందిన క్రెడిట్ కార్డులను అందించనుంది. స్విగ్గీ హెచ్డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు, టాటా న్యూ ప్లస్ హెచ్డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు, టాటా న్యూ ఇన్ఫినిటీ హెచ్డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై డిసెంబర్ 31 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది.షరతులు వర్తిస్తాయి..నెలకు రూ.35000 వేతనం ఉన్నవారికి లేదా సంవత్సరానికి రూ .6 లక్షల ఐటీఆర్ (ఆదాయపు పన్ను రిటర్న్) దాఖలు చేస్తున్న స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులకు మిలీనియా కార్డుకు వార్షిక / జాయినింగ్ ఫీజు రూ .1000 ఉంటుంది. ఒకవేళ కస్టమర్ సంవత్సరానికి రూ .1 లక్ష ఖర్చు చేస్తే ఇది మాఫీ అవుతుంది. డైనర్స్ క్లబ్ ప్రివిలేజ్ యొక్క జాయినింగ్ ఫీజు కూడా మిలీనియా మాదిరిగానే ఉంటుంది, అయితే కస్టమర్ సంవత్సరానికి రూ.3 లక్షలు ఖర్చు చేస్తే మాత్రమే ఇది మాఫీ అవుతుంది. నెలకు రూ.35,000 ఆదాయం ఉన్న వేతన జీవులకు డైనర్స్ క్లబ్ ప్రివిలేజ్, స్వయం ఉపాధి పొందుతున్న వారికి ఏడాదికి రూ.6 లక్షల ఐటీఆర్ తప్పనిసరి.బిజ్ గ్రో క్రెడిట్ కార్డుబిజ్ గ్రో క్రెడిట్ కార్డుకు కూడా




వార్షిక రుసుము రూ. 500 ఉంటుంది. అయితే, సంవత్సరానికి రూ. 1 లక్ష ఖర్చు చేస్తే ఈ రుసుము మాఫీ అవుతుంది. స్వయం ఉపాధి పొందుతున్న వారికి రూ.6 లక్షల ఐటీఆర్ ఉన్నవారికి ఈ కార్డును అందిస్తారు. కస్టమర్లు ఐటీఆర్, జీఎస్టీ రిటర్న్స్, బ్యాంక్ స్టేట్మెంట్లు, మర్చంట్ పేమెంట్ రిపోర్టులను ఉపయోగించి కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. పిక్సెల్ ప్లే కొరకు కూడా వార్షిక రుసుము రూ. 500 ఉంటుంది. వార్షికంగా రూ.1 లక్ష ఖర్చు చేస్తే ఆ రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదు. నెలకు రూ.25,000 వేతనం ఉన్నవారికి, రూ.6 లక్షల ఐటీఆర్ ఉన్నవారికి ఈ కార్డు ఇస్తారు. పిక్సెల్ గోకు వార్షిక రుసుము రూ .250. కస్టమర్ సంవత్సరానికి రూ. 50000 ఖర్చు చేస్తే ఆ రుసుము మాఫీ అవుతుంది. ఈ కార్డులతో లభించే ప్రయోజనాలు, రివార్డులు ఇక్కడ ఉన్నాయి.మిలీనియా క్రెడిట్ కార్డ్5% క్యాష్ బ్యాక్ 1% క్యాష్ బ్యాక్ ఇతర ఖర్చులపై (ఫ్యూయెల్ పై చేసే ఖర్చు మినహాయించి)3 నెలల్లో రూ. 1 లక్ష ఖర్చు చేస్తే రూ. 1000 గిఫ్ట్ వోచర్లుడైనర్స్ క్లబ్ ప్రివిలేజ్‌బుక్ మై షో ద్వారా కొనుగోలు చేసే సినిమా టికెట్లపై బై వన్ గెట్ వన్ టికెట్ ఆఫర్‌స్విగ్గీ, జొమాటోలపై 5 రివార్డు పాయింట్లుకా ంప్లిమెంటరీ వార్షిక సభ్యత్వాలురూ.1500 విలువైన మారియట్, డెకాథ్లాన్ మరియు రూ.1.5 లక్షల త్రైమాసిక ఖర్చులపై మరిన్ని వోచర్లుఎయిట్ కాంప్లిమెంటరీ ఎయిర్ పోర్ట్ లాంజ్ యాక్సెస్ ప్రపంచవ్యాప్తంగాఖర్చు చేసిన ప్రతి రూ. 150కి నాలుగు రివార్డు పాయింట్లు.బిజ్ గ్రో10 ఎక్స్ క్యాష్ పాయింట్లు. ఒక క్యాలెండర్ సంవత్సరంలో 8000 క్యాష్ పాయింట్ల వరకు సంపాదించండి.మీల్ స్టోన్ బెనిఫిట్'గా రూ.1 లక్ష త్రైమాసిక ఖర్చులపై 2000 బోనస్ క్యాష్ పాయింట్ లను పొందండి.
1% ఫ్యూయల్ సర్ ఛార్జ్ మాఫీ.ఖర్చు చేసిన ప్రతి ? 150కి రెండు క్యాష్ పాయింట్లుపిక్సెల్ ప్లే5% క్యాష్ బ్యాక్. డైనింగ్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ కేటగిరీ - బుక్ మై షో మరియు జొమాటోట్రావెల్ కేటగిరీ - మేక్ మై ట్రిప్ మరియు ఉబెర్, గ్రోసరీ కేటగిరీ - బ్లింకిట్ మరియు రిలయన్స్ స్మార్ట్ బజార్, ఎలక్ట్రానిక్స్ కేటగిరీ - క్రోమా మరియు రిలయన్స్ డిజిటల్, ఫ్యాషన్ కేటగిరీ - నైకా మరియు మింత్రా3% క్యాష్ బ్యాక్1% అపరిమిత క్యాష్ బ్యాక్1% క్యాష్ బ్యాక్ (పిక్సెల్ రూపే క్రెడిట్ కార్డు మాత్రమే వర్తిస్తుంది)కస్టమైజ్డ్ కార్డ్ డిజైన్, బిల్లింగ్ సైకిల్‌పిక్సెల్ గో1% అపరిమిత క్యాష్ బ్యాక్
1% క్యాష్ బ్యాక్ (పిక్సెల్ రూపే క్రెడిట్ కార్డులకు మాత్రమే వర్తిస్తుంది)షాప్ చేయండి. సౌకర్యవంతమైన తక్కువ ఖర్చు ఈఎమ్ఐలతో చెల్లించండిఎక్స్ క్లూజివ్ డైనింగ్ ఆఫర్లు, స్విగ్గీ డైన్‌అవుట్ ద్వారా భాగస్వామ్య రెస్టారెంట్లపై 25% వరకు డిస్కౌంట్‌పేజాప్ ద్వారా పిక్సెల్ క్రెడిట్ కార్డ్ కోసం అప్లై చేయవచ్చు.సూచన: ఈ కథనం సమాచారం కోసం మాత్రమే. పూర్తి వివరాలకు సంబంధిత అధికారులను సంప్రదించవలెను. లేదా, అధీకృత వెబ్ సైట్ ను పరిశీలించాలని మనవి.

# డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం లేదా.. అయితే ఈ ప్రయోజనాలను కోల్పోయినట్లే..

**హైదరాబాద్ :** సీజన్లవారిగా మనకు పలు రకాల పండ్లు లభిస్తుంటాయి. సీజన్లలో లభించే పండ్లను తింటే మనం ఆరోగ్యంగా ఉంటాం. చలికాలం సీజన్‌లోనూ మనకు పలు రకాల పండ్లు అందుబాటులో ఉంటాయి. వాటిల్లో డ్రాగన్ ఫ్రూట్ కూడా ఒకటి. ఈ పండ్లు మనకు బయట మార్కెట్‌లో ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. ఇవి చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. లోపల తెలుపు లేదా పింక్ రంగులో ఉండే డ్రాగన్ ఫ్రూట్ పండ్లు మనకు లభిస్తున్నాయి. అయితే వీటిల్లో తెలుపు రంగు డ్రాగన్ ఫ్రూట్స్ మనకు ఎక్కువగా అందుబాటులో ఉంటాయి. అయితే వీటిని పోషకాలకు గనిగా చెప్పవచ్చు. డ్రాగన్ ఫ్రూట్ చప్పగా ఉంటుంది. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.
బరువు తగ్గేందుకు..డ్రాగన్ ఫ్రూట్‌ను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. 100 గ్రాముల డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే మనకు సుమారుగా 60 క్యాలరీలు లభిస్తాయి. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఈ ఫ్రూట్ చక్కని ఆహారం అని చెప్పవచ్చు. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువ తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. అలాగే ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. దీంతోపాటు మెగ్నీషియం, ఐరన్, ఫైబర్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఫ్లూ జ్వరం తగ్గుతాయి. జీర్ణవ్యవస్థ పనితీరుకు..డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. దీంతోపాటు మలబద్ధకం తగ్గుతుంది. కనుక దీన్ని ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగం చేసుకోవాలి. ఈ ఫ్రూట్‌ను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల దీన్ని



తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలిగా అనిపించదు. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫీనోలిక్ యాసిడ్లు, బీటా సయనిన్స్ ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. అలాగే తీవ్రమైన వ్యాధులు వచ్చే రిస్క్ తగ్గుతుంది.వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి..డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చర్మం సాగేగుణాన్ని పొందుతుంది. ఫలితంగా వయస్సు మీద పడే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. అలాగే ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని సంరక్షిస్తాయి. పర్యావరణ కాలుష్యం వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. అలాగే ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు అయిన బీటా సయనిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అందువల్ల తరచూ
ఈ పండ్లను తింటే రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే రోజంతా శక్తివంతంగా, ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఇలా డ్రాగన్ ఫ్రూట్‌ను తరచూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈసారి కూడా బ్యాడ్ న్యూస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి వారు అనర్హులే!

**హైదరాబాద్ :**తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు అనర్హులనే నిబంధన కొనసాగనుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను తెలంగాణ కేబినెట్ తిరస్కరించింది. పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీరాజ్ శాఖను ఆదేశించింది. గురువారం శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులో దీనికి సవరణ చేయలేదు. ఉమ్మడి రాష్ట్రంలో..కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన ఉన్నందున.. ఆ నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు కోరారు. దీనిపై కొందరు మంత్రులు కూడా హామీ ఇచ్చారు. ఆధారాలు లేక..ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ.. చట్టసవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని చేర్చింది. కేబినెట్ ఆమోదానికి పంపింది. కానీ..



దీన్ని మంత్రిమండలి ఆమోదించలేదు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటుపై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో.. ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు చర్చ జరుగుతోంది. నిరాశే..గత ఎన్నికల సమయంలో ఈ నిబంధనను తొలగిస్తారని అంతా భావించారు. ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు ఎన్నికలకు రెడీ అయ్యారు. కానీ అప్పుడు కూడా నిబంధనను మార్చలేదు. మళ్లీ ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ చర్చ జరిగింది. మంత్రులు కూడా హామీ ఇవ్వడంతో.. నిబంధనను తొలగిస్తారని ఆశించారు. కానీ.. ఇప్పుడు కూడా నిరాశే ఎదురైంది. ఏపీలో..స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ అడ్డంకిగా మారిన నిబంధనపై ఏపీ అసెంబ్లీ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరికంటే ఎక్కువ మంది సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఇకపై అనర్హులుగా ప్రకటించే నిబంధనను.. ఆంధ్రప్రదేశ్ శాసనసభ రద్దు చేసింది. ఈ మేరకు చట్ట సవరణ బిల్లును ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా అమోదించింది. దాదాపు 30 ఏళ్ల తర్వాత ఈ నిబంధనను ఏపీలో తొలగించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గిపోవడంతో పాటు వృద్ధుల సంఖ్య పెరగడం, ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోవడం వంటి అంశాలను పరిశీలించి ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో సంతానోత్పత్తి సామర్థ్యం రేటు 2001లో 2.6శాతం ఉంటే 2024నాటికి అది 1.5శాతం మాత్రమే ఉంది.

# హైదరాబాద్‌లో ప్రాపర్టీ కొనుగోలు చేస్తున్నారా..? అయితే ఈ 10 విషయాలు అస్సలు మర్చిపోకండి!



**హైదరాబాద్ :**ప్రస్తుతం హైదరాబాద్‌లో భూములకు మంచి డిమాండ్ ఉంది. ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో భూమి బంగారం కంటే విలువైందిగా మారింది. అంత డబ్బు పెట్టలేని వారు అపార్ట్‌మెంట్లలో డబుల్, త్రిబుల్ బెడ్రూం ఫ్లాట్లను కొనుగోలు చేస్తున్నారు. ఇంకాస్త డబ్బున్న వారు విల్లాలు కొంటున్నారు. అయితే.. భాగ్యనగరంలో భూముల రేట్లతో పాటు.. మోసాలు కూడా పెరుగుతున్నాయి. అందుకే ఏ ప్రాపర్టీ కొనుగోలు చేస్తున్నా.. తప్పకుండా అన్ని విషయాలు తెలుసుకోవాలి. ఆ తర్వాతే కొనుగోలు చేయాలి.

హైదరాబాద్‌లో ప్రాపర్టీ కొనాలనుకునే వారి కోసం 10 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి. 1. బడ్జెట్ నిర్ణయించుకోవడం:మీరు ఎంత ఖర్చు చేయగలరో ముందుగా నిర్ణయించుకోవడం చాలా ముఖ్యం. ఇందులో ఇంటి ధరతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, లోన్, ఈఎంఐలు వంటి అన్ని ఖర్చులు చేర్చాలి. మీరు ఈఎంఐని ఎంత చెల్లించగలరో కూడా పరిగణించాలి. 2. ప్రాంతాన్ని ఎంచుకోవడం:మీరు ఎక్కడ నివసించాలనుకుంటున్నారు, మీ పని ప్రదేశానికి ఎంత దూరం ఉండాలి, అక్కడ మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయి వంటి అంశాలను పరిగణించి ప్రాంతాన్ని ఎంచుకోవాలి. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాలు ఐటీ కంపెనీలకు దగ్గరగా ఉన్నాయి. కాబట్టి ఇక్కడ ధరలు ఎక్కువగా ఉంటాయి. మిగతా ప్రాంతాల్లో ధరలు తక్కువగా ఉంటాయి. కానీ మౌలిక సదుపాయాలు అంతగా అభివృద్ధి చెందకపోవచ్చు. 3. బిల్డర్‌ను ఎంచుకోవడం:బిల్డర్ గత ప్రాజెక్టులు, వారి పేరు మీద ఉన్న కేసులు, వారు రేరాలో నమోదు చేసుకున్నారా లేదా అనే విషయాలను పరిశీలించాలి. బిల్డర్‌తో ఒప్పందం చేసుకునే ముందు ఒకసారి న్యాయ నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. 4. ప్రాజెక్టు అనుమతులు:ప్రాజెక్టుకు అన్ని అవసరమైన అనుమతులు ఉన్నాయో లేదో చూసుకోవాలి. అపార్ట్‌మెంట్‌లు లేదా విల్లాస్ కొనుగోలు చేసేటప్పుడు ఆక్యుపెషన్ సర్టిఫికేట్ ఉందో లేదో చూడాలి. 5. సేల్ డీడ్:సేల్ డీడ్‌లో అన్ని వివరాలు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలి. సేల్ డీడ్‌ను న్యాయ నిపుణుల ద్వారా పరిశీలించించుకోవడం మంచిది. 6. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్:స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను సకాలంలో చెల్లించాలి. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తీసుకోవడం అస్సలు మర్చిపోకూడదు. 7. బ్యాంక్ లోన్:మీరు బ్యాంక్ లోన్ తీసుకుంటే, బ్యాంకు నిబంధనలను జాగ్రత్తగా చదవండి. ఈఎంఐని చెల్లించే సామర్థ్యం మీకు ఉందో లేదో చూసుకోండి. ఆ తర్వాత ఇబ్బందులు పడకుండా ఉంటారు. 8. ఆస్తి పన్ను:ఆస్తి పన్నును సకాలంలో చెల్లించాలి. దీని గురించి క్లుప్తంగా తెలుసుకోవాలి. సందేహం ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలి. 9. ఇతర ఖర్చులు:మరమ్మతులు, ఇన్సూరెన్స్, మెయింటెనెన్స్ ఛార్జీలు వంటి ఇతర ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవాలి. 10. న్యాయ సలహా:రియల్ ఎస్టేట్ కొనుగోలు ఒక సంక్లిష్టమైన ప్రక్రియ. కాబట్టి న్యాయ నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. లేకపోతే తీసుకోవాలి.

# కోరుట్లలో ఘరానా మోసం పింఛన్ ఇప్పిస్తానని వృద్ధురాలి బంగారు ఆభరణాలు చోరీ

**హైదరాబాద్ :**అవ్వా అని పిలిచాడు.. గుర్తు పడుతున్నావా అని అడిగాడు.. పింఛన్ వస్తలేదా అని అప్యాయంగా పలకరించాడు. నాలుగు లక్షలు వచ్చి బ్యాంకులో ఉన్నాయి... ఫోటో దిగితే వస్తాయని మాయ మాటలు చెప్పాడు. ఒంటిపై బంగారం ఉంటే పింఛన్ రాదని చెప్పి ఒట్టి పై ఉన్న బంగారు నగలు తీసి, ఫోటో తీసుకొస్తానని ఆభరణాలతో ఉడాయించాడు. ఈ ఘరానా మోసం జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగింది. బాగున్నావా అవ్వా అంటూ జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దుంపేట గ్రామానికి చెందిన వృద్ధురాలు మెడిసిన్ కోసం కోరుట్ల కు వెళ్ళింది. మందులు తీసుకుని ఇంటికి వెళ్ళేందుకు కోరుట్ల నంది విగ్రహం వద్ద గల బస్టాఫ్ కు చేరింది. ఒంటరిగా వచ్చిన వృద్ధురాలను గమనించిన మోసగాడు, ఆ ముసలమ్మ తో మాటలు కలిపాడు. అవ్వా బాగున్నావా అని పలుకరించాడు. నన్ను గుర్తు పడుతున్నావా అని అడిగాడు. ఏమో నాకు కళ్ళు నదరిస్తాలేవు అని చెప్పింది ముసలమ్మ... నేను మీ వార్డు మెంబర్ ను అంటూ పింఛన్



తీసుకున్నావా అని ఆప్యాయంగా మాటలు కలిపాడు. నాలుగు లక్షలు నీ ఖాతాలో జమ అయిందని చెప్పాడు. ఎవరికి చెప్పకు, నీ ఒక్కదానికి ఆ డబ్బులు ఇప్పిస్తా, ఒక ఫోటో ఇస్తే సరిపోతుంది అన్నాడు. ఆప్యాయంగా నిత్యం చూసిన వ్యక్తిలా పలుకరించడంతో తెలిసిన వ్యక్తేనని ముసలమ్మ ఆ యువకుడిని నమ్మింది. బస్టాప్ నుంచి కొద్ది దూరంలోని సంధిలోకి తీసుకెళ్లాడు. పొటో తీయాలి, నీ ఒంటిపై బంగారు నగలు ఉంటే ఫొటోలో అవి కనిపిస్తే పింఛన్ రాదని నమ్మబలికాడు. దీంతో నిజమే కావచ్చని భావించిన వృద్దురాలు మెడలోని రెండున్నర తులాల బంగారు చైన్, చెవి కమ్మలు తీసి ఇచ్చింది. మరో మహిళా లక్ష్మి అక్కడుంది, ఆమెకు ఈ నగలు ఇచ్చి ఫోటో తీసుకొద్దాం పదా అని చెప్పి నగలతో ఉడాయించాడు. పోలీసులను ఆశ్రయించిన వృద్ధురాలు...యువకుడు చెప్పినట్లు వ్యవహరించిన వృద్ధురాలు మోసపోయి లాబోదిబో అంటు పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు వెంటనే రంగంలో దిగి బస్ స్టాప్ వద్ద సీసీ కెమెరాలను పరిశీలించారు. బస్ స్టాప్ నుంచి బంగారం నగలతో యువకుడు పారిపోయే వరకు సిసి కెమెరాలో స్పష్టంగా యువకుడి తతంగం రికార్డు అయింది. సిసి పుటెజ్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గుర్తుతెలియ వ్యక్తులు మాయ మాటలు చెప్పితే నమ్మి మోసపోవద్దని పోలీసులు కోరుతున్నారు.

# డమ్మీ తుపాకులతో బెదిరించి చోరీ ఆరుగురు కేటుగాళ్లు అరెస్ట్

**హైదరాబాద్ :**జగిత్యాల జిల్లాలో సంచలనం సృష్టించిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈనెల 14న తెల్లవారుజామున 5 గంటలకు బీర్ పూర్ లో గన్నులతో బెదిరించి ఈశ్వరయ్య పై దాడి చేసి ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. మావోయిస్టు అగ్రనేత గణపతి స్వగ్రామం కావడంతో గన్నులతో బెదిరించి చోరీకి పాల్పడడం పోలీసులకు సవాలుగా మారింది. చోరీ చేసింది దొంగలా.. లేకుంటే మావోయిస్టులా అనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేపట్టగా స్థానికుడితో పాటు మరో ఆరుగురు చోరీకి పాల్పడ్డట్లు తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈజీ మనీ కోసం చోరీకి పాల్పడ్డ ఏడుగురు సభ్యులు గల ముఠాలో ఆరుగురి అరెస్టు చేసి ఎస్పీ అశోక్ కుమార్ సమక్షంలో పట్టుబడ్డ వారిని స్వాధీనం చేసుకున్న సొత్తును మీడియాకు చూపించి వివరాలు వెల్లడించారు.




గుప్త నిధుల వేట...చోరీకి దారితీసిన వైనం..జగిత్యాల, మంచిర్యాల జిల్లాలకు చెందిన మున్నీసుల శ్రీనివాస్, చిప్పబత్తుల తులసయ్య , బక్కెనపల్లి అరుణ్, యశోద శ్రీనివాస్, సైదు సహదేవ్, రత్నం మాణిక్యం, ముకునూరి కిరణ్ కుమార్ గ్యాంగ్ గా ఏర్పడ్డారు. కొన్ని రోజుల నుండి కిరణ్ దగ్గర ఉన్న ఒక యంత్రంతో గుప్తా నిదుల కోసం వెతుకుతూ ఉండేవారు. ఎక్కడ కూడా గుప్తా నిధులు దొరకకపోవడంతో బాగా డబ్బులు ఉన్న వారి ఇంట్లో దోపిడి చేసి వచ్చిన డబ్బులతో జల్సా చేద్దామనుకుని ప్లాన్ వేశారు. ఒకరోజు తుమ్మెనాల దగ్గర గల సహదేవ్ హోటల్లో కలిసి బీర్పూర్ లో డబ్బులు, బంగారం ఉన్న సేటు కాసం ఈశ్వరయ్య ఇంట్లో బార్యభర్తలు ఇద్దరు మాత్రమే ఉంటారని తెలుసుకున్నారు. వారు ముసలి వాళ్ళని, వాళ్ళ ఇంట్లో చొరబడి దోపిడి చేస్తే డబ్బు, బంగారు ఆభరణాలు దొరుకుతాయని భావించారు. అనుకున్నదే తడవుగా 13న రాత్రి అందరు కలిసి తుమ్మెనల ధగ్గర గల సహదేవ్ హోటల్లో కలుసుకున్నారు. మంకీ క్యాప్ లు ధరించి బొమ్మ తుపాకీలు పట్టుకొని కిరణ్ కుమార్, అరుణ్, తులసయ్య, మున్నేసుల శ్రీనివాస్ లు బైక్ లపై బీర్పూర్ కి వెళ్ళారు. అర్ధరాత్రి 2.30 గం. లకు కాసం ఈశ్వరయ్య ఇంటి వెనకాల నుండి గోడ దూకి బాత్రూమ్ దగ్గర దాక్కొని ఉన్నారు. ఉదయం 5.00 గం.లకు ఈశ్వరయ్య బాత్రూమ్ కి వెళ్లడానికి రాగా అతనిని గట్టిగా అధిమి పట్టి బొమ్మ తుపాకితో తల మీద కొట్టి చంపుతామని బెదిరించారు. ఇంట్లోకి ఈడుచుకెళ్లి ఈశ్వరయ్య, అతని భార్యను కొట్టి గుడ్డ పేగులు నోట్లో కుక్కి కట్టేశారు.

# వైజాగ్‌లో హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టు రట్టు.. 11 మంది బాలికలకు విముక్తి



**హైదరాబాద్ :**ఏపీలో హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టు రట్టయ్యింది. బాలికలను అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను వైజాగ్‌లో పోలీసులు అరెస్టు చేశారు. కిరండోల్ విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో బాలి కలను అక్రమంగా తరలిస్తున్నారనే సమా చారంతో రైల్వే పోలీసులు ఆకస్మిక దాడి చేశా రు. బాలికలను అక్రమంగా తరలిస్తున్న నిం దితుడు రవి బిసోయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 11 మంది బాలికలను హ్యూమన్ ట్రాఫికింగ్ నుంచి రక్షించారు. రెస్కూ చేసిన బాలికలను ఒడిశాలోని నవరంగ్‌పూర్ ప్రాంతానికి చెందిన బాలికలుగా ప్రాథమికంగా నిర్ధారించారు. వీరిని తమిళనాడుకు తరలిస్తున్నట్లుగా గుర్తించారు. బాలికల పేరిట నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి వారిని అక్రమంగా తరలిస్తున్నట్లు కూడా తెలిసింది. కాగా, ఇప్పటి వరకు ఈ ముఠా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, నేపాల్‌లోని మారుమూల ప్రాంతాలకు చెందిన 100కి పైగా బాలికలను అక్రమ రవాణా చేసినట్లు తెలుస్తోంది. హ్యూమన్ ట్రాఫికింగ్ నుంచి రెస్క్యూ చేసిన బాలికలను ఒడిశా పోలీసులకు వైజాగ్ రైల్వే పోలీసులు అప్పగించనున్నారు. అలాగే ఈ కేసును కూడా ఒడిశా పోలీసులకు బదిలీ చేశారు.

# మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం.. కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీకి ఎల్జీ అనుమతి..!

**హైదరాబాద్ :**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవి ంద్ కేజ్రీవాల్ భారీ షాక్ తగిలింది. మద్యం కుంభకోణానికి సంబం ధించిన మనీలా ండరి ంగ్ కేసు కేజ్రీని విచారించేందుకు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్



ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాఅనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో డిసెంబర్ 5న మాజీ సీఎంను విచారించేందుకు ఈడీ అనుమతి కోరగా.. అందుకు ఎల్జీ తాజాగా పర్మిషన్ ఇచ్చి నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసినట్లు సదరు వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మే 10 నుంచి జూన్ 1 వరకు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరైంది. జూన్ 2న ఆయన మళ్లీ జైలులో లొంగిపోగా, జూన్ 20న ట్రయల్ కోర్టులో బెయిల్ దక్కింది. బెయిల్‌ను ఈడీ సవాల్ చేయడంతో జూన్ 25న హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. జూన్ 26న ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. జూలై 12న ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ సీబీఐ అప్పటికే అరెస్టు చేయడం వల్ల ఆయన జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఇక సెప్టెంబర్ 13న సీబీఐ కేసులోనూ కేజ్రీకి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ దక్కడంతో ఆరునెలల పాటు జైలుజీవితం గడిపిన ఆయన చివరికి సెప్టెంబర్ 14వ తేదీన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులోనే ఈడీ మరోసారి కేజ్రీవాల్‌ను విచారించేందుకు సిద్ధమవుతోంది.


# తెలంగాణ శాసనసభ నిరవధిక వాయిదా



**హైదరాబాద్ :**తెలంగాణ శాసనసభ నిరవధికంగా వాయిదా పడింది. ఈ నెల 9న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు 16వ తేదీకి వాయిదా పడ్డాయి. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమా వేశాలు వరుసగా ఆరు రోజుల పాటు జరి గాయి. మొత్తంగా ఏడు రోజుల్లో 37 గంటల 44 నిమిషాల పాటు సభ నడిచింది. అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ ఏడాది పాలనలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై చర్చించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టారు. లగచర్ల రైతులు, ఆటో డ్రైవర్ల సమస్యలు, ఫార్ములా ఈ కార్ రేసింగ్ అంశాలపై చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని చర్చించేందుకు అంగీకారం తెలపలేదు. కానీ తమకు అవసరం అనుకున్న విషయాలపై చర్చను జరిపింది. అంతేకాకుండా భూమాత సహా పలు బిల్లులను ఈ సమావేశాల్లోనే సభలో ప్రవేశపెట్టింది. ఇక అసెంబ్లీ సమావేశాల్లో చివరి రోజైన శనివారం నాడు మాత్రం రైతు భరోసా, రైతు రుణమాఫీ, 24 గంటల కరెంటుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య వాడీవేడీ చర్చ జరిగింది. రైతు రుణమాఫీ, రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని కేటీఆర్ అసెంబ్లీ సా క్షిగా నిలదీశారు. ఇక చివరలో అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.

# కదులుతున్న రైలు ఎక్కుతూ పట్టాల వద్ద పడిన వ్యక్తి.. తర్వాత ఏం జరిగిందంటే?

**పాట్నా:** కదులుతున్న రైలు ఎక్కేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. అయితే పట్టుతప్పిన అతడు ప్లాట్‌ఫారమ్ నుంచి జారి రైలు పట్టాల వద్ద పడ్డాడు. దీంతో రైల్వే స్టేషన్‌లోని ప్రయాణికులు ఆందోళన చెందారు. అయితే రైలు దాటిన త ర్వాత ప్లాట్‌ఫారమ్ గోడ, రైలు పట్టాల మధ్య ఉన్న ఆ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ




వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్‌లోని సమస్తిపూర్‌లో ఈ సంఘటన జరిగింది. సమస్తిపూర్ రైల్వేస్టేషన్ నుంచి కదులుతున్న సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. అయితే తోపులాటకు పట్టుతప్పిన అతడు జారి ట్రాక్‌పై పడిపోయాడు. కాగా, రైలు కదులుతుండటంతో ఇది చూసిన మిగతా ప్రయాణికులు ఆందోళన చెందారు. వారి అరుపులు, కేకలతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో రైలు పట్టాల వద్ద పడిన ఆ వ్యక్తిని దాటి స్టేషన్ చివర వరకు వెళ్లిన ఆ రైలు ఆగింది. మరోవైపు ప్లాట్‌ఫారమ్ గోడ, రైలు పట్టాల మధ్య ఉన్న ఆ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. దీంతో కొందరు ప్రయాణికులు అతడ్ని ప్లాట్‌ఫారమ్‌పైకి చేర్చారు. అనంతరం ఆ వ్యక్తి ఆ రైలు ఎక్కడంతో అది ముందుకు కదిలింది. ఒకరు రికార్డు చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# కోర్టు బయట వ్యక్తిని నరికి చంపిన గ్యాంగ్



**తిరువనంతపురం:** ఒక వ్యక్తిపై గ్యాంగ్ దాడి చేసింది. ఆ గ్యాంగ్ సభ్యులు కొడవళ్లతో ఆ వ్యక్తి వెంటపడ్డారు. కోర్టు బయట నరికి చంపారు. గ్యాంగ్‌కు చెందిన ఒక వ్యక్తిని పోలీసులు, లాయర్లు పట్టుకున్నారు. కారును వెంబడించిన పోలీసులు పారిపో తున్న ఆ గ్యాంగ్‌కు చెందిన మిగతా వ్యక్తు లను కూడా అరెస్ట్ చేశారు. తమిళ నాడులోని తిరునెల్వేలి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మహిళ హత్య కేసులో నిందితుడైన 25 ఏళ్ల మాయండి శుక్రవారం కేసు విచారణ కోసం కోర్టు వద్దకు చేరుకున్నాడు. కోర్టు కాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న రెస్టారెంట్ వద్ద అతడు ఉండగా ఒక గ్యాంగ్ దాడి చేసింది. దీంతో తప్పించుకునేందుకు మాయండి కోర్టు వైపు పరుగెత్తాడు. వెంబడించిన ఆ గ్యాంగ్ సభ్యులు కోర్టు బయట కొడవళ్లతో నరికి అతడ్ని హత్య చేశారు. కాగా, ఈ సంఘటన చూసి కోర్టు కాంప్లెక్స్ వద్ద ఉన్న వారు షాక్ అయ్యారు. అప్రమత్తమైన పోలీసులు, లాయర్లు ఆ గ్యాంగ్‌కు చెందిన ఒక వ్యక్తిని పట్టుకున్నారు. మిగతా గ్యాంగ్ సభ్యులు కారులో పారిపోతుండగా పోలీసులు వెంబడించి అడ్డుకున్నారు. మరో నలుగురిని అరెస్ట్ చేశారు. మరోవైపు 2023 ఆగస్ట్‌లో ఎస్సీ పంచాయతీ వార్డు సభ్యురాలు ఎన్ రాజమణి హత్యకేసులో మాయండి ఒక నిందితుడని పోలీస్ అధికారి తెలిపారు. దీంతో ఆమె హత్యకు ప్రతీకారంగా ఆ గ్యాంగ్ అతడ్ని హత్య చేసిందని చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మూడేళ్లలో 1445 చ. కిమీ పెరిగిన అటవీ విస్తీర్ణం



**న్యూఢిల్లీ:** దేశంలో అటవీ విస్తీర్ణం గడిచిన మూడేళ్లలో సుమారు 1445 చదరపు కిలోమీటర్లు పెరిగినట్లు తాజా రిపోర్టు పేర్కొన్నది. దీంతో దేశంలో మొత్తం గ్రీనరీ ఏరియా 25.17 శాతానికి చేరుకున్నట్లు ప్రభుత్వ డేటా తెలిపింది. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్(ఐఎస్ఎఫ్ఆర్) ను శనివారం రిలీజ్ చేశారు. కార్బన్ వ్యర్థాలను 2.29 బిలియన్ టన్నులు తగ్గించినట్లు ఐఎస్ఎఫ్ఆర్ రిపోర్టులో పేర్కొన్నారు.అదనంగా మరో మూడు బిలియన్ల టన్నుల కార్బన్‌ను 2030 నాటికి తగ్గించేందుకు ప్లాన్ చేసినట్లు
ఆ రిపోర్టులో వెల్లడించారు. 2021లో 7,13,789 చదరపు కిలోమీటర్లు ఉన్న అటవీ విస్తీర్ణం .. 2023లో 7,15,343 చదరపు కిలో మీటర్లు పెరిగిందని నివేదికలో తెలిపారు. చెట్ల విస్తీర్ణం 1289 కిలోమీటర్ల పెరిగినట్లు నివేదికలో చెప్పారు.

# విజయవాడ ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షల విరమణ ప్రారంభం



**అమరావతి :** దుర్గామల్లికార్జున స్వామి కొలువుదీరిన విజయవాడ ఇంద్రకీలాద్రిపై భవానీ విరమణ దీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. దేవస్థానం అర్చకులు హోమగుండం వెలిగించి దీక్ష విరమణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు.ఈనెల 25 వరకు దీక్ష విరమణ కార్యక్రమాలుంటాయని ఆలయ అధికారులు వివరించారు. భవానీ భక్తుల సౌకర్యం కోసం ఆలయ అధికారులు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. భవానీ భక్తుల దీక్షల విరమణ సందర్భంగా ఈనెల 25 వరకు అన్ని ఆర్జిత సేవలు, టికెట్ల దర్శనాలు రద్దు చేసినట్లు ఆలయ ఈవో వెల్లడించారు.5 రోజుల పాటు మండల, అర్థమండల దీక్షలు ధరించిన ఆరు లక్షల మంది భవానీలు ఇంద్రకీలాద్రికి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చివరి రెండురోజుల్లో రోజుకు లక్ష నుంచి రెండు లక్షల మంది వరకూ భవానీలు వస్తారని భావిస్తున్నారు.భక్తులకు అమ్మవారి ప్రసాదం విక్రయించేందుకు 14 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఇంద్రకీలాద్రి దిగువున 11, కొండపైన ఒకటి, రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్‌లో ఒక్కొక్కటిగా ఏర్పాటు చేశారు. భక్తుల కోసం 20 లక్షల లడ్డూ ప్రసాదం తయారు చేశారు. భవానీ భక్తులు కృష్ణా జల్లు స్నానాలు చేసేందుకు సీతమ్మ వారి పాదాల వద్ద 500, పున్నమి ఘాట్ వద్ద 200, భవానీ ఘాట్ వద్ద 100 షవర్లను ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద సుమారు 4వేల మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఢిల్లీలో ఆప్‌కు షాక్..!



**హైదరాబాద్ :**అసెంబ్లీ ఎన్నికల ముందు దేశ రాజధాని ఢిల్లీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలు బల్బీర్ సింగ్ సుఖ్‌బీర్ దలాల్ రాజీనామా చేసి బీజేపీ చేరారు. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆశీశ్ సూద్ కేంద్ర మంత్రి హర్ష మల్హోత్ర సమక్షంలో ఆ ఇద్దరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.బల్బీర్ సింగ్ ఏకంగా ఆరు పర్యాయాలు ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. బీజేపీ ప్రభుత్వం తన సూచనను పరిగణలోకి తీసుకోవడం లేదని, ఢిల్లీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే స్కూళ్లలో పంజాబీ టీచర్‌లను నియమించడం లేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సర్కారు ఏ పనీ సరిగా చేయడం లేదని సుఖ్‌బీర్ దలాల్ విమర్శించారు.కాగా, ఢిల్లీలో వచ్చే ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బీజేపీ కూడా త్వరలో తమ జాబితాను వెల్లడించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ నుంచి, ముఖ్యమంత్రి అతిషి కల్కాజీ నుంచి, మంత్రులు సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాస్ నుంచి, గోపాల్ రాయ్ బాబర్‌పూర్ నుంచి బరిలో దిగనున్నారు.

# 8 సార్లు పల్టీలు కొట్టిన కారు.. తర్వాత ఏం జరిగిందంటే?



**జైపూర్:** హైవేపై వేగంగా వెళ్లిన కారు అదుపుతప్పింది. రోడ్డుపై 8 సార్లు పల్టీలు కొట్టింది.అయితే అదృష్టవశాత్తు ఆ కారులో ప్రయాణించిన ఐదుగురు వ్యక్తులకు చిన్నగా యమైనా కాలేదు. పైగా అక్కడున్న వారిని టీ అడిగారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం కొం దరు వ్యక్తులు నాగౌర్ నుంచి బికనీర్ వెళ్లేందుకు ఎస్‌యూవీలో ప్రయాణించారు. అయితే హైవేపై వేగంగా వెళ్తున్న ఆ కారు ఒక మలుపు వద్ద అదుపుతప్పింది. డ్రైవర్ స్టీరింగ్‌పై కంట్రోల్ తప్పడంతో ఆ కారు రోడ్డుపై ఎనిమిది సార్లు పల్టీలు కొట్టింది. రహదారి పక్కన ఉన్న కారు షోరూమ్ గేట్‌ను బలంగా ఢీకొట్టి ఆగింది.కాగా, కారు పల్టీలు కొడుతుండగా డ్రైవర్ కిందకు దూకేశాడు. కారులోని మిగతా నలుగురు వ్యక్తులు ప్రమాదం తర్వాత కిందకు దిగారు. అయితే అదృష్టవశాత్తు ఎవరికీ కూడా చిన్న గాయమైనా కాలేదు. ఈ సంఘటన తర్వాత కారు షోరూమ్‌లోకి వెళ్లిన ఆ వ్యక్తులు తమకు టీ ఇవ్వాలని అడిగినట్లు అక్కడున్న ఆ ఏజెన్సీ అధికారి తెలిపారు. కారు ఎనిమిది సార్లు పల్టీలు కొట్టినప్పటికీ అందులో ప్రయాణించిన వ్యక్తులు అద్భుతంగా ప్రమాదం నుంచి తప్పించుకున్నట్లు చెప్పారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.


# విశాఖలో 11 మంది బాలికల అక్రమ రవాణాను అడ్డుకున్న రైల్వే పోలీసులు




**అమరావతి :** ఒడిస్సా నుంచి అక్రమంగా బాలికలను రవాణా చేస్తున్న 11 మందిని విశాఖ రైల్వే పోలీసులు కాపాడారు. శనివారం ఉదయం కిరండో నుంచి విశాఖకు వచ్చిన ఎక్స్‌ప్రెస్ రైలులో ఇద్దరు మేజర్లు సహా 11 మంది బాలికలను అనుమానస్పదంగా గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు.రవి అనే నిందితుడు నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి బాలికలను తరలిస్తున్నట్లు గుర్తించిన అదుపులోకి తీసుకున్నారు.


# నేడు చాలా ప్రత్యేకమైన రోజు.. పగలు కేవలం 8 గంటలు మాత్రమే..!

**హైదరాబాద్ :**నేడు డిసెంబర్ 21 ప్రస్తుతం ఈ డేట్ హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఎందుకంటే ఇవాళ చాలా ప్రత్యేకమైన రోజు అంట. ఆకాశంలో అద్భుతం జరగబోతోందని అంటున్నారు. ఆ అద్భుతం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..సాధారణంగా ఒక రోజులో ఎన్ని గంటలు ఉంటాయి..? 24 గంటలు అని అందరికీ తెలుసు. అందులో పగలు 12 గంటలు, రాత్రి 12 గంటలు ఉంటుంది. ఉదయం 6 గంటలు సూర్యుడు ఉదయిస్తే.. సాయంత్రం 6 గంటలకు అస్తమిస్తాడు. ఇక శీతాకాలంలో మాత్రం ఇందులో కాస్త మార్పులు ఉంటాయి. పగటిపూట తక్కువగా.. రాత్రి సమయం ఎక్కువగా ఉంటుంది. సూర్యుడు తొందరగా అస్తమించి చీకట్లు కమ్మేస్తుంటాయి. సాధారణంగా ఇలా జరిగే ప్రక్రియను అయానంతం సోల్?స్టిస్ అంటారు.అయితే, ఇవాళ సాధారణ రోజుల కంటే పూర్తి భిన్నంగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పగలు కేవలం 8 గంటలు మాత్రమే ఉండనుంది తొందరగా చీకటి పడుతుందంట. దాదాపు 16 గంటలపాటూ రాత్రిని చూడబోతున్నామంట. ఇవాళ అత్యంత తక్కువ పగలు, సుదీర్ఘమైన రాత్రి ఉంటుందని శాస్త్రవేత్తలు



చెబుతున్నారు.శీతాకాలపు అయనాంతం ఏర్పడే రోజున సూర్యుని నుండి భూమికి దూరం ఎక్కువగా ఉంటుంది. అలాగే చంద్రకాంతి భూమిపై ఎక్కువ కాలం ఉంటుంది. శీతాకాలపు అయనాంతం ఏర్పడిన రోజున భూమి దాని ధ్రువం వద్ద 23.4 డిగ్రీల వంపులో ఉంటుంది. ఈ సహజ మార్పు కారణంగా 2024, డిసెంబరు 21న ఈ ఏడాదిలో అత్యంత తక్కువ పగలు, సుదీర్ఘమైన రాత్రి ఏర్పడుతుంది. భూమి దాని అక్షం మీద తిరిగే సమయంలో దక్షిణ అర్ధగోళంలో భూమి నుండి సూర్యుడి దూరం గరిష్టంగా ఉన్న రోజున అయనాంతం వస్తుంది. ఇలా ఏటా రెండుసార్లు జరుగుతుంది.
శీతాకాలపు అయనాంతం ఏర్పడే రోజు, తేదీ ఏటా మారుతూ ఉంటుంది. అయితే అది డిసెంబర్ 20- 23 తేదీల మధ్యనే వస్తుంటుంది. డిసెంబర్ 21న భూమికి సూర్యునికి గరిష్ట దూరం ఉండటం వల్ల సూర్యకిరణాలు ఆలస్యంగా భూమిని చేరుతాయి. ఈ కారణంగా ఉష్ణోగ్రతలో స్వల్ప తగ్గుదల కూడా కనిపిస్తుంది. దీంతో శీతాకాలంలో ఏర్పడే అయనాంతంపై పలు దేశాలలోని ప్రజలు పలురకాల నమ్మకాలను పాటిస్తుం టారు. చైనాతో పాటు ఇతర తూర్పు ఆసియా దేశాల్లో, బౌద్ధమతంలోని యిన్, యాంగ్ శాఖకు చెందిన ప్రజలు శీతాకాలపు అయనాంతం ఐక్యత, శ్రేయస్సును అందించే రోజుగా భావిస్తారు. ఉత్తర భారతదేశంలోని ప్రజలు శ్రీకృష్ణునికి నైవేద్యం సమర్పించి, గీతాపారాయణం చేస్తారు. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో పుష్య మాస పండగను ఘనంగా జరుపుకుంటారు. సూర్యుడి ఉత్తరాయణ ప్రక్రియ శీతాకాలపు అయనాంతం నుంచి మొదలవుతుంది. అందుకే మన దేశంలో దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుంది.

# మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పరీక్షలు.. హాల్ టికెట్లు విడుదల.. ఇలా డౌన్‌లోడ్ చేసుకోండి




**హైదరాబాద్ :**తెలంగాణలోని ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీని ప్రభుత్వం వేగవంతం చేసింది. మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) పోస్టులకు ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పరీక్షలకు సంబంధించి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ బోర్డు హాల్ టికెట్లను విడుదల చేసింది. లింక్ ద్వారా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిసెంబర్ 29న కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించనున్నారు.అభ్యర్థులకు సూచనలు.. 1.అభ్యర్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలి. 2.హాల్ టికెట్లను ఏ4 సైజ్‌లో ప్రింట్ తీసుకోవాలి. దాని అభ్యర్థి ఫొటోను అతికించి, సంతకం చేయాలి. ఈ రెండు స్పష్టంగా ఉంటేనే చెల్లుబాటు అవుతుంది. 3.హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవడంతో ఏదైనా ఇబ్బందులు ఉంటే.. పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య 7416908215 నంబర్‌కు కాల్ చేయొచ్చు. 4.పరీక్ష కేంద్రంలోని ప్రవేశించే సమయంలో కచ్చితంగా హాల్ టికెట్లను చూపించాలి. 5.హాల్ టికెట్‌పై అభ్యర్థి ఫొటో, సంతకం లేకపోతే.. 3 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, గెజిటెట్ ఆఫీసర్ ధ్రువీకరించిన హామీ పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు అందజేయాలి. 6.పరీక్షలకు వచ్చే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు.. ప్రభుత్వం గుర్తించి పాస్‌పోర్ట్, ఓటర్ ఐడీ కార్డు, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకురావాలి. 7.అభ్యర్థుల నమోదుకు సమయం పడుతుంది కాబట్టి.. నిర్ణీత రిపోర్టింగ్ కంటే ముందే వస్తే మంచిది. 8.రిజిస్ట్రేషన్ సమయంలో బయోమెట్రిక్ ఉంటుంది. కాబట్టి అభ్యర్థులు చేతులకు మెహందీ, ఇంక్, టాటూలు లేకుండా చూసుకోవాలి. 9.పరీక్ష సమయానికి నిమిషం ఆలస్యం అయినా లోపలికి అనుమతించరు. మధ్యాహ్నం 2.45 గంటల లోపే పరీక్షా కేంద్రంలోనికి వెళ్లాలి. 10.అభ్యర్థులు వారికి కేటాయించిన కేంద్రాల్లోనే పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లో సెంటర్ మార్పు ఉండదు.

# మైనర్లు వాహనాలు నడిపితే పేరెంట్స్ జైలుకే..! పోలీసుల హెచ్చరికలు

**హైదరాబాద్ :**రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించారు. మైనర్ల డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 285 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. ఆ వాహనాలను సీజ్ చేసి, పట్టుబడిన మైనర్లకు వారి తల్లిదండ్రులకు సిరిసిల్లలో ఎస్పీ అఖిల్ మహాజన్ కౌన్సెలింగ్ నిర్వహించారు. మొదటి తప్పుగా భావిస్తూ ఈ చాలాన్ల కింద జరిమాన విధిస్తూ వాహనాలు వదిలి పెట్టారు.మరోసారి పట్టుబడితే కేసులు తప్పవు..ఎస్పీతరచు మైనర్ లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమేనని కావున ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని పేరెంట్స్ కు హితవు పలికారు. తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారణం అవుతున్నారని తెలిపారు. రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ చేయడం వలన ఒక వ్యక్తి మరణించాడని ఆ మైనర్ తల్లిదండ్రులపైన కేసు నమోదు




చేయడం జరిగిందన్నారు.మైనర్ డ్రైవింగ్ చేస్తూ, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమై ఎదుటి వారి ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన శిక్షలు పడేలా చట్టాలు ఉన్నాయని చెప్పారు. తల్లిదండ్రులు, వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు.రోడ్డు భద్రతపై క్లాసులు...మైనర్ల డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు,
మైనర్ డ్రైవింగ్ తో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్య్ర కమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ కిడ్స్ పేరుతో రోడ్డు ప్రమాదాలు హెల్మెట్ వినియోగం రోడ్డు సేఫ్టీ పై పిల్లలకు తరగతి గదిలో అవగాహన కల్పించడం ద్వారా పిల్లలు ఇంటికి వెళ్లి పెద్దలకు చెప్పే విధంగా చర్యలు తీసుకుం టున్నా మని ప్రకటించారు. పోలీసులు స్పెషల్ డ్రైవ్ తో మైనర్ ల డ్రైవింగ్ ను కట్టడి చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

# దయచేసి వినండి.. జనవరి 9 వరకు ఈ రైళ్లు రద్దు అయ్యాయండి!

**హైదరాబాద్ :**సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని కాజీపేట- కొండపల్లి సెక్షన్ మోటమర్రి రైల్వే స్టేషన్ వద్ద మూడో రైల్వే లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నాన్ ఇంటర్ లాకింగ్ పనుల దృష్ట్యా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నడిచే పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేసింది. ఇంకొన్నింటిని దారి మళ్లించింది. దీంతో ఈ నెల 25 నుంచి జనవరి 9 వరకు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగనుంది.రద్దయిన రైళ్లు ఇవే..డిసెంబరు 25- జనవరి 9 మధ్య.. కాజీపేట- డోర్నకల్ మెమూ (07753), డోర్నకల్- కాజీపేట మెమూ (07754), డోర్నకల్- విజయవాడ మెమూ (07755), విజయవాడ- డోర్నకల్ మెమూ(07756), విజయవాడ- భద్రాచలం రోడ్డు మెమూ (07979), భద్రాచలం రోడ్డు- విజయవాడ మెమూ (07278)



డిసెంబరు 28, 29, జనవరి 02, 05, 07, 08, 09 తేదీల్లో.. 12705 గుంటూరు- సికింద్రాబాద్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, 12706 సికింద్రాబాద్- గుంటూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, డిసెంబరు 27, జనవరి 01, 04, 07, 08, 09 తేదీల్లో.. 12713 విజయవాడ- సికింద్రాబాద్ శాతవాహన ఎక్స్‌ప్రెస్, 12714 సికింద్రాబాద్- విజయవాడ శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్లు రద్దు అయ్యాయి.పాక్షికంగా రద్దైన రైళ్లు..డిసెంబరు 27- జనవరి 09 మధ్య... 17201, 17202 గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలును రద్దు చేశారు. దూర ప్రాంతాల మధ్య నడిచే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను దారి మళ్లించారు. జనవరి 07, 08, 09 తేదీల్లో నంబరు 20834 విశాఖపట్నం వందేభారత్ రైలు, డిసెంబరు 27, 28, జనవరి 01, 04, 06, 07, 08 తేదీల్లో నం.17406 ఆదిలాబాద్- తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలును రీ-షెడ్యూల్ చేశారు. ఈ మార్పులను ప్రయాణికులు గమనించాలని అధికారులు సూచించారు.

# దయాపరుడు

**విక్రమార్క చక్రవర్తి అనంతరం ఆయన కుమారుడు కీర్తికేతుడు రాజ్యానికి వచ్చాడు. తండ్రిలా కాకుండా దయాహీనుడై ప్రజలపై ఎన్నో పన్నులు విధించాడు. తన కొడుకైన విజయ భాస్కరుడు పేదలకు దానధర్మాలు చేయడం తట్టుకోలేక కొడుకుతోపాటు భార్యకు కూడా మరణశిక్ష విధించాడు కీర్తికేతుడు. అదృష్టవశాత్తూ మరణం నుంచి తప్పించుకున్న విజయభాస్కరుడు.. దొంగలు ఓ ఆడపిల్లను కాళికాదేవికి బలివ్వడానికి తీసుకురావడం చూశాడు. వెంటనే, ఆ విగ్రహాన్ని నరికేయడానికి కత్తి ఎత్తాడు. “మాతా! నువ్వు మూడులోకాలకూ పూజ్యురాలవు. అటువంటి నిన్ను నేను రక్షించడమేమిటి? నువ్వే మమ్మల్ని చల్లగా చూడాలి. ఇకనుంచి బలులు స్వీకరించనని మాటిచ్చావు. నాకంతే చాలు” అంటూ అమ్మవారికి నమస్కరించాడు విజయభాస్కరుడు. పక్కనే కట్టిపడేసి ఉన్న అమ్మాయిని తీసుకుని అక్కడినుంచి బయటికి వచ్చేశాడు. కొడుకు తీసుకువచ్చిన అమ్మాయితో అనునయంగా మాట్లాడి వివరాలు రాబట్టింది మహారాణి చారుమతీదేవి. ఆ అమ్మాయి పేరు కలభాషిణి. చంద్రగుప్త మహారాజు కూతురు. వాళ్లది చంద్రప్రస్థ నగరం అని తెలుసుకుని, ఆమెను తన తల్లిదండ్రులకు అప్పగించాలనే సంకల్పంతో.. తల్లీ కొడుకులిద్దరూ చంద్రప్రస్థానికి బయల్దేరారు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత ఒకనాటి సాయంత్రం వేళకు నగరానికి కొద్దిదూరంలోని ఒక గ్రామానికి చేరుకున్నారు.**



అక్కడ ఒక నిరుపేద బ్రాహ్మణుని ఇంట్లో ఆ రాత్రికి వాళ్లు ముగ్గురూ బస చేశారు. భోజనాలయ్యాక మాటలమధ్యలో ఆ బ్రాహ్మణ దంపతుల దీనగాథ విని, విజయభాస్కరుడు నిలువునా కరిగిపోయాడు. కానీ, వాళ్లకు ఎలా సాయం చేయాలో తోచలేదు.

మరునాడు వీధి అరుగుమీద కూర్చుని ఉండగా విజయభాస్కరునికి ఒక దండోరా వినిపించింది.

“అందరూ వినండహో.. పదిరోజుల కిందట కోటలో దొంగలు పడ్డారు. సొమ్ముతోపాటు యువరాణి వారిని కూడా ఎత్తుకుపోయారు. యువరాణిని తెచ్చి అప్పగించిన వారికి అర్ధరాజ్యంతోపాటుగా, ఆమెనిచ్చి పెళ్లి చేస్తామని రాజుగారు ప్రకటించారహో!”..

అది విన్న విజయభాస్కరుడు ఓ నిర్ణయానికి వచ్చి.. “చాటింపు విన్నారు కదా! ఆ అమ్మాయే యువరాణి కలభాషిణి. ఆమెను తీసుకువెళ్లి రాజుగారికి అప్పగించమని మీ అబ్బాయితో చెప్పండి. మీకు అర్ధరాజ్యం దక్కుతుంది. మీ దారిద్ర్యం తొలగిపోతుంది” అన్నాడు విజయభాస్కరుడు.. ఆ ఇంటి యజమానితో.అతడి మంచిమనసుకు తన కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియక రెండు చేతులూ జోడించాడు బ్రాహ్మణుడు. తన కుమారుడైన నిగమశర్మను పిలిచి, సంగతి సందర్భాలు వివరించి చెప్పాడు. విజయభాస్కరుడు ఇచ్చిన కత్తిని చేతబట్టుకుని, యువరాణిని తీసుకుని కోటకు వెళ్లాడు నిగమశర్మ.

మహారాజుకు యువరాణిని అప్పగించాడు. ఆయన ఆనందం పట్టలేక నిగమశర్మను కౌగిలించుకుని..

“అయ్యా! మీరెవరు? మా అమ్మాయిని మీరెక్కడ చూశారు?! దొంగలేమయ్యారు?! వాళ్లు దోచుకున్న సొమ్ములు దొరికాయా?” అని ప్రశ్నించాడు.“మహారాజా! మాది ఈ పట్టణమే! ఇటీవల నేను ఉత్తరదేశ యాత్రలు చేసి, అడవి మార్గం నుంచి తిరిగి వస్తున్నాను. ఓ పదిమంది దొంగలు ఈ అమ్మాయిని ఎత్తుకుని వెళుతుంటే నా కత్తితో ఎదిరించాను. దెబ్బకు వాళ్లు పారిపోయారు” అని సమాధానం ఇచ్చాడు నిగమశర్మ.

“బ్రాహ్మణుల్లా ఉన్నారు. మీకు సాము చేయడం తెలుసా? కదురు తిప్పగలరా?!” అడిగాడు మహారాజు.

“జంధ్యాలు వడుకుతాను కనుక, కదురు తిప్పగలను. సాము గరిడీలు తెలియవు” అని అమాయకంగా చెప్పాడు నిగమశర్మ.

అతడివంక జాలిగా చూసి.. “జంధ్యాలు వడికే కదురు కాదు స్వామీ! కత్తితో కదురు తిప్పగలరా!? ఏదీ ఆ కత్తి ఓసారిలా ఇవ్వండి” అని అడిగి తీసుకున్నాడు చంద్రగుప్తుడు.

దానిపై ‘విక్రమార్క చక్రవర్తి’ అన్న పేరు చూసిన తరువాత, ఏదో మోసం జరుగుతున్నదనే అనుమానం అతనిలో బలపడింది. ఆలోచనలో పడ్డాడు.

ఇంతలో నిగమశర్మ కొద్దిగా హడావుడి చేస్తూ.. “మీ కుమార్తెను తెచ్చి ఇచ్చినవారికి అర్ధరాజ్యం, ఆమెనిచ్చి వివాహం జరిపిస్తామన్నారు. తొందరగా పెళ్లి ముహూర్తం పెట్టించండి” అన్నాడు దర్పంగా.

మహారాజు అతడి తీరుకు చిరాకుపడ్డాడు.

“ప్రస్తుతానికి ఈ వెయ్యి వరహాలూ పట్టుకుపో! పెళ్లి సంగతి తరువాత చూద్దాం” అని అతణ్ని పంపించి వేశాడు. కుమార్తె వద్దకు వెళ్లి..

“నిన్ను కాపాడిన వాళ్లెవరమ్మా? ఇప్పుడు వచ్చిన అబ్బాయేనా?!” అని ఆరా తీశాడు.“కాదు నాన్నగారూ!” అంటూ ఆమె జరిగినదంతా పూసగుచ్చినట్లు వివరించింది.వెంటనే సైన్యాన్ని వెంటబెట్టుకుని నిగమశర్మ ఇంటికి వెళ్లాడు చంద్రగుప్తుడు. అక్కడ విజయభాస్కరుణ్ని చూస్తూనే.. ‘నా కూతురు చెప్పిన వీరుడు ఇతడే అయి ఉంటాడు’ అని ఊహించగలిగాడు. కానీ, నిగమశర్మ కుటుంబానికి సాయం చేయాలని తీర్మానించుకున్నందువల్ల, విజయ భాస్కరుడు తన ఉనికిని దాచిపెట్టాడు.తానో బాటసారిని మాత్రమేనని చెప్పాడు. చేసేది లేక చంద్రగుప్తుడు తిరిగి వెళ్లిపోయాడు. విజయభాస్కరుడు వెంటనే తల్లిని తీసుకుని అక్కడినుంచి నిష్క్రమించాడు.కొన్నిరోజుల ప్రయాణం తరువాత చిత్రకూటమనే అగ్రహారానికి చేరుకున్నాడు. అక్కడ ధనవంతుల ఇళ్లన్నీ విడిచిపెట్టి ఒకానొక పేదగృహాన్ని ఎంపిక చేసుకున్నాడు. గుమ్మం ముందు నిలబడి ఇంట్లో వారిని పిలిచాడు.

యజమానురాలు బయటికి వచ్చింది.

“అమ్మా! మేము పరదేశీయులం. ఈమె మా తల్లి. చాలాదూరం నడిచి రావడం వల్ల అలిసిపోయింది. ఈ పూటకు మీ ఇంట్లో ఆతిథ్యం ఇవ్వగలరా?” అని అడిగాడు విజయభాస్కరుడు.

అందుకామె.. “ఎంతమాట.. రండినాయనా!” అని ఆహ్వానించింది.

చారుమతి లోపలికి వెళ్లింది. విజయభాస్కరుడు స్నానానికి బయల్దేరుతుండగా.. ఆ ఇల్లాలు తన ఆఖరు కొడుకైన గుణసాగరుడిని తోడు పంపించింది. స్నానం చేస్తున్నంతసేపూ గుణసాగరుడు చెప్పిన మాటల్లో విజయ భాస్కరునికి కొన్ని సంగతులు తెలిశాయి.

ఒకప్పుడు విక్రమార్క మహారాజు దేశాటన చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఒక విప్రుని ఇంట్లో బసచేశాడు. ఆయన చేసిన ఉపచారాలకు సంతోషించి, ఈ అగ్రహారాన్ని రాసిచ్చాడు. క్రమంగా అగ్రహారం పెరిగి పెద్దదైంది. ఇక్కడివారంతా మహాపండితులు, ధనవంతులయ్యారు. ఒక్క గుణసాగరుని కుటుంబమే ఆర్థికంగా వెనుకబడింది. అతనికి ఏడుగురు అన్నలున్నారు. వారంతా కొద్దోగొప్పో చదువుకున్నారు. సంపాదన కోసం దేశాటన చేస్తున్నారు. ఇతనికి మాత్రం చదువు అబ్బలేదు.. ఇంతవరకూ విషయాలన్నీ చెప్పిన తరువాత.. “అన్నా! నన్నూ మీతోపాటు రానివ్వండి. ఏదో పని చేసుకుని బతుకుతాను” అని కోరాడు గుణసాగరుడు.

ఆ మాటలు విని విజయభాస్కరునికి చాలా జాలివేసింది. కానీ, తనకే ఏ దిక్కూ లేనప్పుడు మరొకరిని ఎలా పోషించగలడు?! అందుకనే మిన్నకుండిపోయాడు. భోజనాదికాలు పూర్తయిన చాలాసేపటికి ఆ ఇంటి యజమాని దేవభట్టు వచ్చాడు. ఆయన్ని చూస్తూనే..

“ఇంత ఆలస్యం చేశారేం?!” అని అడిగిది భార్య.

అందుకు దేవభట్టు.. “ఈవేళ ఒక విశేషం చూశాను. నేను రాజవీధిలో ఒక అంగడిలో కూర్చుని ఉండగా భటులు కొందరు ఒక బంగారు విగ్రహాన్ని బండిపై పెట్టి చాటింపు వేసుకుంటూ తీసుకువెళ్లారు. ఆ వింత పూర్తిగా చూసి వచ్చేసరికి ఆలస్యం అయింది” అని ఆగాడు దేవభట్టు. “బంగారు విగ్రహాన్ని ఊరేగిస్తూ చాటింపు వేశారా.. ఏమని?!” ఆసక్తికొద్దీ అడిగింది ఇల్లాలు. అందుకు దేవశర్మ.. “ఆ సంగతి చెప్పాలంటే నీకు మొదటినుంచి కథంతా వివరంగా చెప్పాలి” అంటూ చెప్పడం మొదలు పెట్టాడు. అక్కడికి కొద్దిదూరంలో రత్నకూటమనే నగరం ఉంది. దానిని చంద్రావలోకుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయనకు అనేకమంది భార్యలున్నారు. కానీ, వాళ్లలో ఏ ఒక్కరూ ఆయన మనసును గెలుచుకోలేదు. దాంతో చింతాక్రాంతుడై ఉన్న రాజు ఒకరోజు వేటకు వెళ్లారు. అడవి పందిని వేటాడుతూ దారితప్పి తన సైన్యం నుంచి దూరంగా విడిపోయాడు. ఆ కారడవిలో ఒక సుందర తటాకం ఒడ్డున వనకన్యలాంటి ఒక సుందరీమణిని చూశాడు. ఆమె దేవలోక అప్సరస అయిన మేనక కూతురు. పేరు ఇందీవరప్రభ. ఆమెను చూడగానే చంద్రావలోకుడు ప్రేమలో పడ్డాడు. కానీ, ఆమె అభ్యంతరం చెప్పింది. తన పెంపుడు తండ్రి అయిన దేవవ్రతుని అనుమతి లేనిదే పెళ్లాడలేనని చెప్పింది. అప్పుడు చంద్రావలోకుడు ఆ సిద్ధుణ్ని వెతుక్కుంటూ వెళ్లాడు. రాజులోని వినయగుణాన్ని చూసి, సిద్ధుడు మెచ్చుకున్నాడు.“రాజా! క్షత్రియులకు ఆయుధం పట్టడం ధర్మమే! కానీ వాటితో మూగజీవాలను హింసించకూడదు. ఇకనుంచి వేటాడటాన్ని విడిచిపెట్టు” అన్నాడు సిద్ధుడు.రాజు అందుకు అంగీకరించాడు. సిద్ధుడు ఏం కావాలో కోరుకోమనగా, ఇందీవర ప్రభను కోరుకున్నాడు రాజు. అలా వాళ్లిద్దరికీ పాణిగ్రహణం జరిగింది. కొత్తభార్యతో కలిసి రాజధానికి తిరిగివస్తూ చంద్రావలోకుడు అడవిమార్గంలోని ఓ మర్రిచెట్టుకింద తన తొలిరేయిని గడిపాడు. ఆ మర్రిచెట్టు జ్వాలాముఖుడనే బ్రహ్మరాక్షసుడిది. రాత్రంతా ఎక్కడెక్కడో సంచరించి, తెల్లవారబోతున్నదనగా తన నివాసానికి చేరుకున్న జ్వాలాముఖుడు.. ఆ జంటను చూసి ఆగ్రహోదగ్రుడయ్యాడు. “ఎవడురా నువ్వు? నా చెట్టుకిందికి రావడానికి దేవతలు సైతం భయపడతారు. అటువంటి చోటికి నువ్వు రావడమే కాకుండా, స్త్రీతో రమించి నా ప్రదేశాన్ని అపవిత్రం చేశావు. ఇప్పుడే నిన్ను కబళిస్తాను” అని హుంకరిస్తూ ముందుకు రాబోయాడు.చంద్రావలోకుడు గజగజ వణుకుతూ.. “మహాత్మా! నీ ఇంటికి అతిథులుగా వచ్చినవారిని నువ్వే భక్షించడం ధర్మం కాదు. నేను నీ శరణుజొచ్చుతున్నాను. నన్ను రక్షించు” అని వేడుకున్నాడు.దాంతో బ్రహ్మరాక్షసుడి మనసు కరిగింది. “సరే.. నిన్ను విడిచిపెట్టేస్తాను. కానీ, ఒక పక్షం రోజులలోపు నాకో పదహారేళ్ల బ్రాహ్మణ కుమారుణ్ని బలిగా సమర్పించాలి. అతడి కాళ్లను తల్లి, చేతులను తండ్రి పట్టుకుని ఉండగా నువ్వు నీ కత్తితో తల నరికి నాకు రక్తతర్పణం చేయాలి. చెప్పిన గడువు లోపల ఈ షరతు పూర్తి చేయలేకపోయావో ఎక్కడ దాక్కున్నా నిన్ను పట్టి నీ రక్తం పీల్చి తీరుతాను” అని హెచ్చరించాడు.చంద్రావలోకుడు బతుకుజీవుడా అనుకుంటూ రాజధానికి తిరిగి వచ్చాడు. జరిగింది మంత్రులకు చెప్పాడు. “నా ప్రాణాలకోసం వేరొకరిని బలిపెట్టడమా?! అయినా కన్నకొడుకుని చంపుతుంటే దగ్గరుండి సహకరించే కఠినాత్ములు ఎక్కడైనా ఉంటారా?!” అన్నాడు చంద్రావలోకుడు విచారంగా.అందుకు మంత్రులు బాగా ఆలోచించి అతనికో ఉపాయం చెప్పారు. దానిప్రకారం చంద్రావలోకుని ఎత్తుకు సరిపడే బంగారు విగ్రహాన్ని పోతపోయించారు. దాని చేతిలో ఒక దానపత్రాన్ని ఉంచారు.‘బ్రహ్మరాక్షసునికి ఎవరైతే తమ కుమారుణ్ని బలివ్వడానికి సహకరిస్తారో, వారికి ఆ బంగారు విగ్రహం కానుకగా ఇవ్వబడుతుంది’ అని అందులో రాసి ఉంచారు.అని కథంతా చెప్పిన తరువాత.. “ఈవేళ ఆ విగ్రహం మన ఊరు వచ్చింది. దాన్ని చూస్తే నాకో మంచి ఊహ తోచింది. మనింట్లో పనికిమాలిన వాడొకడున్నాడు కదా! వాణ్ని బలిచ్చి, బంగారు విగ్రహం పొందితే మన దరిద్రం అంతా వదిలిపోతుంది” అన్నాడు దేవభట్టు.

“ఎవరా పనికిమాలినవాడు?!” అని అడిగిందామె.

“ఇంకెవరూ.. గుణసాగరుడే!” అన్నాడు దేవభట్టు.

ఆ మాట వింటూనే అరుగుమీద విజయభాస్కరునితోపాటు కూర్చుని అంతసేపూ తల్లిదండ్రుల మాటలు వింటున్న గుణసాగరుని గుండెలు అదిరిపోయాయి.

## శెంబు లింగాన్ని శెంబు ఏదిరా అని అడిగితే దాచిపెట్టిన బంగారాన్ని దొంగోళ్లకు సూపెట్టిండు



ఎన్కట ఒక ఊర్లె శెంబులింగం అనే ఎడ్డోడు ఉంటుండె. ఆనికేం దెల్వది. అంత పిసపిస.. నసనస. ఊర్లె అందరికి ఆడు టైంపాస్. ఈళ్ల ఊరు అడివికి పక్కన్నే ఉంటుండె.


ఎప్పటికి దొంగల భయం ఉంటుండె. అట్లనే ఒకపారి బందిపోటోల్లు ఊరు మీద వడుతండ్లని మత్లావు దెలిశింది. ఊరోల్లంత ఆల్లతాన ఉన్న బంగారం, నగలు, నాణాలు అన్ని ముల్లెలు గట్టి సావిడి కాడున్న గడ్డివాము కింద పొక్క దవ్వి అండ్ల దాశివెట్టిండ్లు. ఓనాడు రాత్రి అనుకున్నట్టె దొంగల గుంపచ్చి ఊరుమీద వడ్డది. ఇల్లిల్లు దేవులాడిండ్లు. ఏద్దొరికితె అది ముల్లె గట్టుకున్నరు.

ఎవ్వల దగ్గర ఎండి బంగారం గనవడకుంటె.. ముచ్చట ముందే దెలిశిందేమోనని ఒక్కొక్కన్ని గొట్టుకుంట అడుగవట్టిండ్లు.

శెంబులింగం దగ్గరికి రాంగనే ఆడెట్లనో అనిపిచ్చిండు. ఆని పిసపిస సూపులు, బట్టలు జూశి జరంత గమ్మతి జేద్దామని.. “నీ పేరేంది?” అంట అడిగిండొకడు. ఎంటనే.. “శెంబులింగం” అంట గట్టిగ జెప్పిండు.. ఇనంగనే అందరు పుసుక్కున నవ్విండ్లు. ఇంకింత మజాక్ జేద్దామని ఇంకోడు.. “శెంబులింగం.. గిలాసలింగం ఏందిరా?! నువ్వు శెంబులింగమైతే మరి నీ శెంబు ఏదిరా?” అంట అడిగిండు.

పేరువెట్టి ‘శెంబు.. గింబు’ అనంగనే మనోనికి మస్తు రేషమచ్చింది. ఎంటనే.. “నా శెంబా..! అందరు ఆల్ల బంగారం ఏడ దాశిపెట్టిండ్లో నేను గూడ నా శెంబును ఆన్నే దాశివెట్టిన” అంట జెప్పిండు. అసలు ముచ్చట ఎరుకయ్యేటాలకు, దొంగలు గడ్డివామి కింద దాశివెట్టిన ముల్లేమూటా అంత సదుర్కవోయిండ్లు. ఊరోల్లంత నెత్తినోరు గొట్టుకుంట.. “ఓరి పిస్సోడా! నువ్వు జెయ్యవట్టే మా ముల్లెలన్ని వోయినయ్” అంట తిట్టవట్టిండ్లు. మనోడు తక్వ తిన్నడా.. “మీ ముల్లెలే వేయినట్టు ఏడుత్తాండ్లు.. నా శెంబు గూడ వోయింది” అంట లబోదిబోమన్నడు.

## బాబోయ్.. బొంబాయి టైలర్!



మా పాతింటి నుంచి ఊరి పెద్ద చెరువుకు వెళ్లే దారిలో వరమ్మ ఇల్లు ఉండేది. వరమ్మ నడివయసు దాటిన ఇల్లాలు. ఎవరి కులం ఏమిటో తెలుసుకోవాలన్న ఆసక్తీ, తెలుసుకునేనైపుణ్యమూ మాకు అప్పటికీ, ఇప్పటికీ లేవు.

అప్పట్లో ఎవరినైనా కులం పేరుతోనే గుర్తించేవారు, పిలిచేవారు. అదికూడా వాళ్ల వృత్తిని బట్టే ఉండేదనుకుంటా. ఉదాహరణకు అవుసలోళ్లు, శాలోళ్లు, చాకలోళ్లు, కుమ్మరోళ్లు, కమ్మరోళ్లు, వడ్లోళ్లు, కోమట్లు, బామండ్లు.. ఇలా బాహాటంగానే మాట్లాడుకునేవారు. మా ఇంటికి కూడా.. ‘గా కర్ణాల ఇంటికి బొయ్యి కల్యమాకు అడుక్కరాపో!’ అనో.. ‘సల్ల పొయ్యిమను పో!’ అనో తమ పిల్లల్ని పంపేవారు. ఆ విధంగానే వరమ్మను ఎప్పుడూ మేర వరమ్మ అనేవాళ్లందరూ. వరమ్మ వాళ్లింట్లో ఓ పాత కుట్టుమిషన్ ఉండేది. దాని ముందు ఓ చెక్క స్టూల్ మీద కూర్చుని బట్టలు కుడుతూ ఉండేది. పాత తెలుపు – నలుపు సినిమాల్లో తల్లులందరూ అలా కుట్టుమిషిన్లు తొక్కి.. బట్టలు కుట్టి.. తమ కొడుకుల్ని డాక్టర్ లేదా ఐఏఎస్ చదివించడమూ, కూతుళ్ల పెళ్లి చేయడమూ చూశాను. కొన్నిసార్లయితే చెట్టంత కొడుకు వచ్చి.. ‘అమ్మా! నేను బియ్యే ప్యాసయ్యానమ్మా!’ అని తల్లి నోట్లో స్వీట్ పెట్టబోతుంటే ఆ తల్లి వద్దని గుక్కెడు రక్తం కక్కుకుని చనిపోవడం.. ‘ఎంత పని చేశావమ్మా!’ అంటూ ఆ కొడుకు నోట్లో పిడికిలి కుక్కుకుని ఏడవడం కూడా చూశాను. ఆ చివరి విషయం నాకు నచ్చకపోయినా.. కుట్టుమిషన్ అంటే నాకు చాలా క్రేజ్, గౌరవం ఉండేవి. అంత గొప్పదైన ఆ మిషన్ ఎప్పుడైనా ఓసారి తొక్కాలని అనుకునేదాన్ని. కానీ, ఆ అవకాశం దొరికేది కాదు. మా నానమ్మ ఏ టైలర్‌నీ మెచ్చేది కాదు. ఎవరు కుట్టినా ఆ బ్లౌజ్‌కి రిపేర్ ఉండాల్సిందే! కొన్నిసార్లు తనే మళ్లీ రిపేర్ చేసుకునేది. లేకపోతే వరమ్మకు ఇచ్చేది. అలా ఇచ్చినవి తీసుకురమ్మని మమ్మల్ని పంపేది.

అదేమిటో గానీ మేము ఎప్పుడు వరమ్మ ఇంటికి వెళ్లినా.. ఆ మిషన్ రిపేర్‌లోనే ఉండేది. బెల్ట్ తెగిపోవడమో, బాబిన్‌లో దారం చిక్కుపడటమో లేదా మిషన్ హార్డ్‌గా తిరుగుతున్నదని నూనె వేసి ఉంచడమో.. జరిగేది.

“బిడ్డా! మీరెందుకు ఒచ్చిన్రు? నేను తీస్కొచ్చి ఇస్త తియ్యి” అనేది వరమ్మ.. ఒక కంటి అద్దంలోంచి చూస్తూ. ఆ రోజుల్లో దారిద్ర్యం ఏ స్థాయిలో ఉండేదో వరమ్మను చూస్తే తెలిసేది. ఆమె కళ్లద్దాల్లో ఒక అద్దమే బాగుండేది. ఇంకో అద్దం పగిలి గీతలు పడి ఉండేది. ఫ్రేమ్ కూడా ఒక పక్క మొత్తం విరిగిపోవడంతో, దానికి ఒక సన్నని పొడవాటి బట్టపేలిక కట్టి చెవి చుట్టూ చుట్టుకుని ఉండేది. “అయ్యో! గంత పాడయింది. ఇంకోటి కొనుక్కోక పోయినవా?!” అని మేము అడిగితే.. “పైసల్ గావొద్దామ్మా?!” అనేది. మేము నిస్సహాయులం అయ్యేవాళ్లం. వాళ్లది చాలా చిన్న ఇల్లు. గోడలకు దేవుళ్ల పటాలూ, క్యాలెండర్లూ, దూలాలకు ఫొటోఫ్రేములూ వేళ్లాడుతూ ఉండేవి. అందులో ఒక ఫొటో మమ్మల్ని చాలా భయపెట్టేది. అది వాళ్ల పెద్ద కూతురిది. పక్కూరి సంబంధమే అని పెళ్లి చేస్తే.. వాళ్లు చిత్రహింసలు పెట్టేవాళ్లట. చివరికి ఆమె ఉరేసుకుని చనిపోయిందట. విషాదం ఏమిటంటే.. అప్పటివరకూ ఆమె ఒక్క ఫొటో కూడా దిగలేదట. శవ పంచనామా సమయంలో వచ్చిన ఫొటోగ్రాఫర్‌ను బతిమిలాడి.. కొన్ని డబ్బులిచ్చి ఆమెది ఒక ఫొటో తీయించి ఫ్రేమ్ కట్టించి పెట్టుకున్నారట. మెడలో ఉరితాడుతో, బయటికి పొడుచుకు వచ్చిన నాలుకతో.. భయంకరంగా ఉండేది.

ఆమె రెండో కూతురు కూడా చాలామంచిది. కానీ పెళ్లయినా వీళ్లింట్లోనే ఉండేది. కుట్టు మిషన్ మహత్యమో ఏమో గానీ.. తరువాతి ఇద్దరు మగపిల్లల్నీ, ఇద్దరు ఆడపిల్లల్నీ బాగానే చదివించింది వరమ్మ. ఆడ పిల్లలిద్దరూ గవర్నమెంట్ టీచర్లయ్యారు. మగవాళ్లలో పెద్దాయన బొంబాయి వెళ్లి టైలర్ అయ్యాడు. అప్పట్లో బాంబే టైలర్స్ అంటే చాలా క్రేజ్ ఉండేది. ఓసారి మా నాన్న మా పుట్టిన రోజుల గౌన్ల కోసం అప్పుడే కొత్తగా వస్తున్న మంచి ప్రింటెడ్ సింథటిక్ బట్ట తెచ్చాడు. ఆ టైంలో ఈ బాంబే టైలర్ ఎందుకో వచ్చాడు. “నేను బ్రహ్మాండంగా కుడతా!” అని మా అమ్మను కన్విన్స్ చేసి తీసుకెళ్లాడు. మాకు ప్రతిరోజూ ఆ ఫ్రాకులు వేసుకున్నట్టు కలలే! పొద్దున లేవగానే వాళ్లింటికి పరిగెత్తడం.. “ఇవాళ శనివారం, నిన్న అమాశ.. కొత్తబట్టలు కుట్టొద్దు” అంటూ కారణాలు చెప్పి, అతడు పని మొదలుపెట్టకపోవడం.. చూసి నిరాశపడటం జరిగేది. చివరికి అక్క పుట్టినరోజు రేపనగా మొత్తానికి రెండు గౌన్లు కుట్టి తెచ్చాడు. అవి చూసి మేము నీరుగారి పోయాం. అక్క బాగా సన్నం, పొడవు. తనకేమో గౌను పొట్టిగా కుట్టి నడుమూ, చేతులూ కూడా కరెక్టుగా సరిపడేంతగా ఇంక ఏమాత్రం పెంచడానికి వీల్లేనట్టు కుట్టాడు. నేను కొంచెం బొద్దు. నాకు సరిపడేలాగానే కుట్టి.. చేతులు మాత్రం ఒకటి పొడవూ, ఒకటి పొట్టీ.. ఇలా కుట్టాడు. ఒకరిది ఒకరం ఎక్స్‌చేంజ్ చేసుకోలేని పరిస్థితి. మేము గునుస్తుంటే అమ్మ.. “పోనీలే! నేను సరిజేస్త తియ్యండి” అని మమ్మల్ని ఓదార్చింది. అమ్మ జాకెట్లు అమ్మే చేతితో కుట్టుకునేది.

“ఇంతకూ బొంబాయిల నువ్ ఏం జేస్తవయ్యా?!” అని నాన్న అడిగితే.. “అక్కడ బట్టలు అందిస్త! మడుతబెడ్త. అయిన భీ రోజు జూస్త గద! మంచిగనే కుడ్త గనీ, గీడ మా అమ్మ మిషిని మంచిగలేదు” అన్నాడట. అట్లా అయ్యింది మా బొంబాయి టైలర్ పని.

# ఇంటర్నేషన్ క్రికెట్‌లో టెస్టులు, వన్డేలతో పాటు టీ20ల్లో అశ్విన్ తీసిన చివరి వికెట్ ఎవరిదంటే?

టీమిండియా దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. అశ్విన్ రిటైర్‌మెంట్ క్రికెట్ వర్గాలతో పాటు అభిమానులను షాక్‌కు గురిచేసింది. ఆస్ట్రేలియా గడ్డపై ... టెస్ట్ సిరీస్ మధ్యలోనే కెరీర్‌కు అశ్విన్ గుడ్‌బై చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. అశ్విన్ రిటైర్‌మెంట్‌వెనుక ఏదో పెద్ద కారణమే ఉండి ఉంటుందని పుకార్లు షికారు చేస్తోన్నాయి. అశ్విన్ రిటైర్‌మెంట్ ప్రకటించేలా టీమ్ మేనేజ్‌మెంట్ చేసిందని ఫ్యాన్స్ విమర్శలు గుప్పిస్తోన్నారు.అశ్విన్ రిటైర్‌మెంట్ వెనుక అవమానాలు ఉండొచ్చు అంటూ అతడి తండ్రి చేసిన కామెంట్స్ క్రికెట్ వర్గాల్లో కలకలాన్ని రేపుతోన్నాయి. అశ్విన్ రిటైర్‌మెంట్‌పై అతడి భార్య ప్రీతి ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. అశ్విన్ రిటైర్‌మెంట్ గురించి కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు కోచ్ గంభీర్‌కు మాత్రమే తెలుసునని, కోహ్లితో పాటు మిగిలిన క్రికెటర్లు కూడా అశ్విన్ రిటైర్‌మెంట్ ప్రకటనతో షాక్ అయ్యారని తెలుస్తోంది.






106 టెస్టులు...కాగా పద్నాలుగేళ్ల సుదీర్ఘ కెరీర్‌లో అశ్విన్ 106 టెస్టులు, 116 వన్డేలు, 56 టీ20 మ్యాచ్‌లు ఆడాడు అశ్విన్. టెస్టుల్లో 537 , వన్డేల్లో 156, టీ20లో 72 వికెట్లు తీశాడు అశ్విన్. బౌలర్‌గానే కాకుండా బ్యాట్‌తో అశ్విన్ సత్తా చాటాడు. టెస్టుల్లో 3503 రన్స్ చేశాడు. ఆరు సెంచరీలు, పద్నాలుగు హాఫ్ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో 707 రన్స్ మాత్రమే సాధించాడు.టెస్టుల్లో అశ్విన్ తీసిన చివరి వికెట్ ఎవరిదంటే?టెస్టుల్లో చివరగా మిచెల్ మార్ష్‌ను ఔట్ చేశాడు అశ్విన్. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కేవలం పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రమే స్థానం దక్కించుకున్న అశ్విన్ పద్దెనిమిది ఓవర్లు వేసి 53 పరుగులు ఇచ్చి కేవలం ఒక్క వికెట్ సాధించాడు. ఆ వికెట్ మిచెల్ మార్ష్‌ది కావడం గమనార్హం.వన్డేల్లో లాస్ట్ వికెట్...వన్డేల్లో అశ్విన్ తీసిన లాస్ట్ వికెట్ కూడా ఆస్ట్రేలియన్ క్రికెటర్‌దే కావడం గమనార్హం. 2023 వన్డే వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో కామెరూన్ గ్రీన్‌ను అశ్విన్ ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో కూడా అతడు ఒకే వికెట్ తీశాడు.

ఈ మ్యాచ్‌లో టీమిండియా విజ యం సాధించింది.జింబాబ్వే క్రికెటర్...టీ20ల్లో టీమి ఒడియా తరఫున అశ్విన్ బరిలో దిగి రెండేళ్లు దాటిపోయింది. చివరగా 2022లో టీ20 వరల్డ్ కప్ ఆడాడు అశ్విన్. టీ20ల్లో అశ్విన్‌కు గమనార్హం.

# భారత మాజీ స్టార్ క్రికెటర్‌కు అరెస్ట్ వారెంట్.. కేసు ఏంటంటే..



భారత మాజీ స్టార్ క్రికెటర్‌కు అరెస్ట్ వారెంట్.. కేసు ఏంటంటే..టీమిండియా మాజీ స్టార్ బ్యాటర్ రాబిన్ ఊతప్ప చిక్కుల్లో పడ్డాడు. అతడిపై అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్? (పీఎఫ్)కు సంబంధించిన మోసం కేసులో అతడికి నోటీసులు జారీ అయ్యాయి. ఊతప్పకు చెందిన ఓ క్లాతింగ్ కంపెనీ విషయంలో ఈ మోసం జరిగినట్టు ఈపీఎఫ్‌వో అధికారులు గుర్తించారు.గడువులోగా చెల్లించకపోతే..డిసెంబర్ 27లోగా ఉద్యోగులకు చెందిన రూ.24లక్షల బకాయిలను ఈపీఎఫ్?వోకు కట్టకపోతే రాబిన్ ఊతప్ప అరెస్ట్ కావాల్సి వస్తుందని వారెంట్‌లో ఉంది. ఉద్యోగుల జీతాల్లో నుంచి కట్ చేస్తున్న మొత్తాన్ని ఈపీఎఫ్?లో జమ చేయడం లేదని అధికారులు గుర్తించారు. దీనిపైనే పీఎఫ్ రీజనల్ కమిషనర్ సుధాక్షరి గోపాల్ రెడ్డి.. ఊతప్పకు వారెంట్ జారీ చేశారు.కేసు ఇదే..సెంచరీ లైఫ్‌స్టైల్ బ్రాండ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఓ క్లాతింగ్ బ్రాండ్‌ను రాబిన్ ఊతప్ప బెంగళూరులో నడుపుతున్నాడు. ఆ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న వారి వేతనాల్లో నుంచి పీఎఫ్ కోసం కోత విధించిన సుమారు రూ.24లక్షలను ఈపీఎఫ్‌వోలో జమ చేయలేదు. దీంతో దీన్ని మోసంగా పరిగణించి ఈపీఎఫ్‌వో అధికారి అరెస్ట్ వారెంట్ ఇచ్చారు.డిసెంబర్ 4నే అరెస్ట్ వారెంట్ జారీ చేసినా మళ్లీ తిరిగి వచ్చిందని సుధాక్షరి తెలిపారు. "పులకేశినగర్‌లోని తన ఇంట్లో రాబిన్ ఊతప్ప లేరు. అందుకే డిసెంబర్ 4న జారీ చేసిన అరెస్ట్ వారెంట్ తిరిగి వచ్చింది" అని వెల్లడించారు. ఊతప్ప ప్రస్తుతం దుబా య్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. వారెంట్ మళ్లీ జారీ చేయాలని, డిసెంబర్ 27లోగా బకాయిలు చెల్లించకపోతే అరెస్ట్ చేయాలని పోలీసులకు ఈపీఎఫ్?వో అధికారి సూచనలు ఇచ్చారు.రాబిన్ ఊతప్ప భారత్ తరఫున 46 వన్డేలు ఆడి 934 పరుగులు చేశాడు. ఆరు అర్ధ శతకాలు బాదాడు. 13 అంతర్జాతీయ టీ2 0ల్లో 249 రన్స్ చేశాడు. ఐపీఎల్‌లో ఊతప్ప ఎక్కువగా సక్సెస్ అయ్యాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెం గళూరు, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, పుణె వారి యర్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లకు ఆడాడు. దూకుడైన బ్యాటిం గ్‌తో చాలా మ్యాచ్‌ల్లో అదరగొట్టాడు. 2014లో కోల్‌కతా నైట ౖడర్స్ ఐపీఎల్ టైటిల్ గెలువడంతో ఊతప్ప కీలకపాత్ర పోషించాడు.

# ఆరోగ్య బీమాపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వాయిదా..!

జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీ ప్రీమియంలపై జీఎస్టీ తగ్గించాలన్న నిర్ణయాన్ని జీఎస్టీ కౌన్సిల్ వాయిదా వేసింది. శనివారం జై సల్మేర్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరిగింది. బీమా రంగంపై ఏర్పాటైన మంత్రుల బృందానికి సారథ్యం వహిస్తున్న బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి మాట్లాడుతూ జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపుపై మరింత చర్చ జరపాల్సిన అవసరం ఉందని శనివారం చెప్పారు. జనవరిలో మరోమారు మంత్రుల బృందం సమావేశం అవుతుందన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపుపై ప్రతిపాదించడానికి ముందు మరోసారి తమ మంత్రుల బృందం సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. గ్రూప్ ఇన్సూరెన్స్, వ్యక్తిగత బీమా పాలసీ లేదా సీనియర్ సిటిజన్ల బీమా పాలసీ తదితర అంశాలపై మరోసారి చర్చిస్తామన్నారు.ఇంతకుముందు సామ్రాట్ చౌదరి కన్వీనర్‌గా బీమాపై జీఎస్టీ హేతుబద్ధీకరణ మంత్రుల బృందం.. రూ.5 లక్షల వరకూ సీనియర్ సిటిజన్ల ఆరోగ్య బీమా, టర్మ్ జీవిత బీమా పాలసీపై జీఎస్టీ ఐదు శాతానికి తగ్గించాలని సామ్రాట్ చౌదరి బృందం ప్రతిపాదించింది. బీమా పాలసీల ప్రీమియంలపై జీఎస్టీ తగ్గించడం వల్ల తమ ఆదాయం పడిపోతుందని పలు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రూ.5 లక్షలు దాటిన ఆరోగ్య బీమాపై 18 శాతం జీఎస్టీ రేటు యథాతథంగా కొనసాగుతుంది.





# ఐదేళ్లలో రూ. 1 లక్షను రూ. 76 లక్షలు చేసిన మల్టీ బ్యాగర్ స్టాక్ ఇది..



ఇటీవలి కాలంలో ఇన్వెస్టర్లకు పెద్ద ఎత్తున లాభాలను ఆర్జించి పెట్టిన మల్టీ బ్యాగర్ లలో పీటీసీ ఇండస్ట్రీస్ ఒకటి. ఈ కంపెనీ దలాల్ స్ట్రీట్ లో లేటెస్ట్ మల్టీబ్యాగర్ స్టాక్ గా అవతరించింది, ఇది పెట్టుబడిదారులకు ఐదేళ్లలో 7,500% పైగా రాబడిని అందించిది. ఐదేళ్ల క్రితం కంపెనీలో ఇన్వెస్టర్లు పెట్టిన రూ.లక్ష పెట్టుబడి ఇప్పుడు రూ.76 లక్షలకు చేరింది. ప్రస్తుతం ఈ కంపెనీ షేరు విలువ రూ.11,675 స్థాయికి చేరువలో ఉంది. పీటీసీ ఇండస్ట్రీస్ షేరు ధర గత ఏడాది 77 శాతం, అంతకుముందు ఏడాదిలో 102 శాతం పెరిగింది.2019 లో రూ. 150..పీటీసీ ఇండస్ట్రీస్ షేరు ధర 2019 డిసెంబర్లో ట్రేడైన రూ.150 స్థాయి నుంచి 7,500 రెట్లు పెరిగింది. కంపెనీ ఇప్పటికే బలమైన పెట్టుబడిదారుల ఆసక్తిని కలిగి ఉన్నప్పటికీ, రక్షణ రంగంలోకి కూడా అడుగుపెట్టడం వల్ల కంపెనీ మరింత వృద్ధి చెందే అవకాశాలున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.పీటీసీ ఇండస్ట్రీస్ అక్విజిషన్ వివరాలుపీటీసీ ఇండస్ట్రీస్ ఇటీవల ట్రాక్ ప్రెసిషన్ సొల్యూషన్స్ కొనుగోలు పూర్తయినట్లు ప్రకటించింది. నేషనల్ సెక్యూరిటీ అండ్ ఇన్వెస్ట్మెంట్ యాక్ట్ 2021 కింద యునైటెడ్ కింగ్ డమ్ యొక్క సంబంధిత అథారిటీ నుండి అవసరమైన ఆమోదం పొందిన తరువాత, సెక్యూరిటీస్ పర్చేజ్ అగ్రిమెంట్ (ఎస్పిఎ) ప్రకారం ఇతర షరతులను నెరవేర్చడం ద్వారా అక్టోబర్ 18, 2024 నాటి వాటా కొనుగోలు ఒప్పందానికి అనుగుణంగా ట్రాక్ ప్రెసిషన్ సొల్యూషన్స్ లో 100% వాటా కొనుగోలు పూర్తయినట్లు పిటిసి ఇండస్ట్రీస్ డిసెంబర్ 19 న విడుదల చేసిన ప్రకటనలో ఎక్స్చేంజీలు, పెట్టుబడిదారులకు తెలియజేసింది.ముందు ముందు మరింత పైకిఐసిఐసిఐ సెక్యూరిటీస్ విశ్లేషకులు ఈ కొనుగోలుపై వ్యాఖ్యానిస్తూ, "మా అంచనాలో ట్రాక్ ప్రెసిషన్ సొల్యూషన్స్ అధునాతన మెషినింగ్ టెక్నాలజీ టైటానియం, సూపర్‌అలోయ్ కాస్టింగ్ లలో పిటిసి ఇండస్ట్రీస్ సామర్థ్యాలను భర్తీ చేస్తుంది.

# బీసీసీఐకి శ్రేయాస్ అయ్యర్ క్లియర్ మెసేజ్.. 50 బంతుల్లో 10 సిక్సర్‌లతో సెంచరీ

ఈ ఏడాది ప్రారంభంలో సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా నుంచి తనను తొలగించిన బీసీసీఐకి శ్రేయాస్ అయ్యర్ ఓ క్లియర్ మెసేజ్ ఇచ్చాడు. విజయ్ హజారే ట్రోఫీ అద్భుత సెంచరీ ద్వారా ఈ మెసేజ్ పంపాడు. ముంబై జట్టు కెప్టెన్‌గా వ్యవహరించిన అయ్యర్.. కేవలం 50 బంతుల్లో సెంచరీ బాది తన జట్టును పటిష్ఠ స్థితిలో నిలిపాడు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం కర్ణాటక జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అయ్యర్ ఈ ఘనత సాధించాడు.కర్ణాటకతో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబైకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఏడు పరుగుల వద్ద వికెట్ పడింది. అయితే రెండో వికెట్‌కు ఆయుష్ మాత్రే (78), హార్దిక్ తమోర్ (84) 141 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి ముంబైకి బలమైన పునాది వేశారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ (114).. శివమ్ దూబే (63) తో కలిసి 148 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. దూబే 36 బంతుల్లో ఐదు సిక్సులు, ఐదు ఫోర్‌లతో 63 పరుగులు చేయగా, అయ్యర్ 55 బంతుల్లో 10 సిక్సర్‌లతో 114 పరుగుల రాబట్టాడు. 50 బంతులకే సెంచరీ పూర్తిచేశాడు.చాంపియన్స్ ట్రోఫీకి ముందు అయ్యర్ అద్భుత ప్రదర్శన బీసీసీఐకి క్లియర్ మెసేజ్‌గా చెప్పవచ్చు. సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో తనకు చోటు కల్పించాలని బీసీసీఐకి అయ్యర్ స్పష్టంగా సందేశం పంపినట్లయ్యింది. ఇదిలావుంటే ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో పంజాబ్ కింగ్స్ ఎలెవన్ ఫ్రాంచైజీ శ్రేయాస్ అయ్యర్‌ను రూ.26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది.




# కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌కు నోటీసులు.. 7 రోజుల్లో స్పందన లేకపోతే చట్టపరమైన చర్యలు

టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందిన ఓ పబ్‌కు అధికారులు నోటీసులు జారీ చేశారు. బెంగళూరు ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లీకి చెందిన వన్ 8 కమ్యూన్ పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహానగర పాలిక అధికారులు గుర్తించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు.బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం సమీపంలోని ఎమ్‌జీ రోడ్డులో గల రత్నం కాంప్లెక్స్‌లో ఆరవ అంతస్తులో ఉన్న ఈ రెస్టారెంట్ అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సహా ఎలాంటి అనుమతులూ లేకుండానే నిర్వహిస్తున్నారని సామాజిక కార్యకర్త వెంటకేష్ బెంగళూరు సివిల్ బాడీ ఫిర్యాదు చేశారు. ఫైర్ సేఫ్టీ చర్యలు లేకపోవడం వల్ల ప్రమాదం పొంచి ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపిన బీబీఎంపీ అధికారులు.. ఆ ఫిర్యాదు నిజమేనని తేల్చారు. ఈ మేరకు నవంబర్ 29న కోహ్లీకి చెందిన ఆ పబ్‌కు నోటీసులు జారీ చేశారు.అయితే, పబ్ యాజమాన్యం నోటీసులకు స్పందించకపోగా దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో విఫలమైంది. దీంతో అధికారులు కోహ్లీ పబ్‌పై మరోసారి చర్యలకు పూనుకున్నారు. ఈ మేరకు తాజాగా నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన ఎన్‌వోసీని సమర్పించాలని ఆదేశించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, ఈ ఏడాది జులైలో కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌పై ఎఫ్ఐఆర్ నమోదైన విషయం తెలిసిందే. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేశారు



# పీఎఫ్ మోసం కేసులో.. మాజీ క్రికెటర్ ఊతప్పకు అరెస్టు వారెంట్ జారీ



**బెంగుళూరు:** మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు పీఎఫ్ ఇచ్చే అంశంలో అతను మోసానికి పాల్పడినట్లు తేలింది. అతనికి చెందిన బట్టల కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ఖాతాల్లోకి పీఎఫ్ జమ చేయలేదు. అయితే 27వ తేదీ వరకు అతని టైం కల్పించారు. ఒకవేళ 24 లక్షల బకాయి చెల్లించకుంటే అతన్ని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి.బెంగుళూరుకు చెందిన సెంటౌరస్ లైఫ్ స్టయిల్ బ్రాండ్స్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆ కంపెనీ సుమారు 24 లక్షలు చెల్లించాల్సి ఉంది. కానీ ఆ డబ్బులు అతను చెల్లించలేదని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ సదాక్షరి గోపాల్ రెడ్డి తన అరెస్టు వారెంట్‌లో పేర్కొన్నారు. డిసెంబర్ నాలుగవ తేదీన ఆ వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు చెందిన పీఎఫ్ అమౌంట్‌ను విత్‌డ్రా చేసినట్లు ఊతప్పపై ఆరోపణలు ఉన్నాయి. అయితే అతను ఉద్యోగుల అకౌంట్లలోకి నిధులను డిపాజిట్ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.పేద కార్మికుల పీఎఫ్ అకౌంట్లను సెటిల్ చేయని ఊతప్పను అరెస్టు చేయాలని లేఖలో కోరారు. భారత జట్టు తరపున 59 అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆడాడు. ఐపీఎల్‌లో అతను పాపులర్ ప్లేయర్. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఊతప్ప 1183 రన్స్ చేశాడు. దాంట్లో ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# ఆసియాకప్ టోర్నీ.. ఫైనల్‌కు దూసుకెళ్లిన యువ భారత్





**సింగపూర్:** అరంగేట్రం మహిళల అండర్-19 ఆసియాకప్ టోర్నీలో భారత్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవా రం జరిగిన మ్యాచ్‌లో యువ భారత్ 4వికెట్ల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. టోర్నీలో అపజ యమెరుగని భారత్..తుది పోరులో నిలిచింది. తొలుత ఆయూశీ శుక్లా(4/10) ధాటికి లంక 20 ఓవర్లలో 98/9 స్కోరుకు పరిమితమైంది. ఈ యువ లెఫ్టార్మ్ స్పిన్నర్ ధాటికి లంక బ్యాటర్లు స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. కెప్టెన్ మనుడి నానయకర(33) టాప్‌స్కోరర్‌గా నిలిచింది.పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ ఆయూశి స్పిన్ మాయాజాలంతో చెలరేగడంతో లంక దగ్గర సరైన సమాధానం లేకపోయింది. ఓపెనర్లు సంజన(9), హిరుణి హన్సిక(2) 12 పరుగులకే పెవిలియన్ చేరగా, ఐదో వికెట్‌కు నానయకర, నిసానసల నెలకొల్పిన 22 పరుగుల భాగస్వామ్యం అత్యుత్తమమైంది.ఆయూశీకి తోడు పరునిక సిసోడియా(2/27) రెండు వికెట్లు పడగొట్టారు. ఆ తర్వాత 99 పరుగుల కోసం లక్ష్యఛేదనకు దిగిన భారత్ 14.5 ఓవర్లలో 102/6 స్కోరు చేసింది. పరుగుల ఖాతా తెరువకుండానే ఐశ్వరి(0) ఔట్ కాగా, కమలిని(28) ఆకట్టుకుంది. టోర్నీలో తన సూపర్‌ఫామ్‌ను కొనసాగిస్తున్న తెలంగాణ యువ బ్యాటర్ గొంగడి త్రిష(32) అత్యధిక స్కోరుతో జట్టు విజయంలో కీలకమైంది. లంక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ త్రిష తన ఇన్నింగ్స్‌లో 2 ఫోర్లు, 3 భారీ సిక్స్‌లతో అలరించింది. సనిక(4), కెప్టెన్ నికి ప్రసాద్(3), భవిక(7) విఫలమయ్యారు.

Printed, Published & Owned by Kandadi Mahender Reddy, Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co - Operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchal - Malkajgiri District, Hyderabad-500037 (TS). Published at H.No. 3-99, Quthbullapur Village and Mandal, GHMC Circle, Medchal - Malkajgiri District, Hyderabad - 500055, Editor Kandadi Mahender Reddy, RNI TITLE Code: TELBIL01734 File No. 1373208 Cell : 9490617666,9490617567